www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కరీంనగర్

20

ఆదివారం ○ 27-8-2017





ప్రకాశం గంజ్‌లో ఎమ్మెల్యే గంగుల,మేయర్ రవీందర్‌సింగ్ పూజలు

కొలువుదీరిన
గణనాథులు

- ఘనంగా వినాయక చవితి వేడుకలు
- జిల్లాలో నవరాత్రి ఉత్సవ శోభ

20లో

-కరీంనగర్ కల్చరల్

సంక్షోభంలో గ్రానైట్ పరిశ్రమ

- ఒకవైపు చైనా యుద్ధభయం.. మరోవైపు బ్రిక్ సదస్సు.
- తగ్గిన రూ.100 కోట్ల వ్యాపారం
- మూసివేత బాటలో పాలీషింగ్ యూనిట్లు

గ్రానైట్.. జిల్లావ్యాప్తంగా విస్తరించిన పరిశ్రమ.. ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున గ్రానైట్ చైనాకు ఎగుమతి అయ్యేది.. రెండు నెలల క్రితం వరకు కోట్లలో వ్యాపారం జరిగేది.. ఇప్పుడు పరిస్థితులు మారాయి.. చైనాతో సరిహద్దు వివాదం గ్రానైట్ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపింది.. యుద్ధం మొదలైతే ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని భయపడుతున్న కొనుగోలుదారులు ఇక్కడికి రావడం లేదు.. మరోవైపు నవంబర్‌లో చైనా దేశంలోని షామిన్‌లో బ్రిక్స్ సదస్సు జరుగనుంది. వివిధ దేశాల నేతలు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యావరణ సమస్య ఎదురుకాకుండా ఉండేందుకు సుమారు 30వేల గ్రానైట్ ప్యాక్టరీలపై అక్కడి ప్రభుత్వం ఆంక్షలు విధించింది.. దీంతో ఎగుమతులు నిలిచిపోయాయి.. జీఎస్టీతో సతమతమవుతున్న గ్రానైట్ వ్యాపారులు ఎగుమతులు తగ్గిపోవడంతో విలవిలలాడుతున్నారు.. ఇప్పటికే 40 క్వారీలు మూతబడ్డాయి.. 3,500 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోగా మరో ఆరు వేల మంది ఉపాధికి దూరమయ్యారు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

8లో





కోర్టు చౌరస్తాలో డివైడర్ పక్కనే ఉన్న కంకర కుప్ప

ఎక్కడి కుప్పలు అక్కడే...

- ప్రధాన రోడ్లపై ప్రమాదకరంగా మట్టి,కంకర
- పట్టించుకోని అధికారులు

-కరీంనగర్ టౌన్

6లో



రోదిస్తున్న చంద్రయ్యగౌడ్ కూతురు

ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

- విధులకు వెళుతూ తుపాకీతో కాల్చుకున్న చంద్రయ్య గౌడ్
- మిస్‌ఫైర్ కావచ్చంటున్న కుటుంబ సభ్యులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఐజీ, సీపీ
- డిప్రెషన్‌తోనే చంద్రయ్యగౌడ్ ఆత్మహత్య :పోలీసు కమిషనర్

పోలీస్ హెడ్ క్వార్టర్స్.. సమయం ఉదయం 10.15 గంటలు.. ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం.. ఉలిక్కి పడిన పోలీస్ అధికారులు, సిబ్బంది అటువైపు వెళ్లే సరికి అక్కడ రక్తపు మడుగులో పడి వున్న ఏఆర్ కానిస్టేబుల్ దూలం చంద్రయ్యగౌడ్ కనిపించాడు. నగరంలోని రాంనగర్‌లో నివాసముంటున్న చంద్రయ్యగౌడ్ విధులకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరాడు.. ఆయన జైలులోని ఖైదీలకు ఎస్కార్ట్‌గా ఆసుపత్రికి వెళ్లాల్సి ఉంది.. ఇందుకోసం ఆయుధాగారం నుంచి తుపాకీ(ఎస్ఎల్ఆర్)ని తీసుకున్నాడు.. వెనకవైపు ఉన్న తన బైక్ వద్దకు వెళ్లి నోటిలో తుపాకీ పెట్టుకుని కాల్చుకుని కుప్పకూలాడు.. సంఘటన స్థలాన్ని డీఐజీ రవివర్మ, సీపీ కమలాసన్‌రెడ్డి పరిశీలించారు.. చంద్రయ్యగౌడ్ కొన్ని రోజులుగా డిప్రెషన్‌కు గురవుతున్నాడని, ఆ కారణంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని సీపీ అన్నారు..

-కరీంనగర్ క్రైం

7లో





చంద్రయ్యగౌడ్ మృతదేహం

పేద మహిళలకు
బతుకమ్మ చీరలు

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఎస్పీ సింగ్

6లో

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

ప్రజలు అప్రమత్తంగా
ఉండాలి...

పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి

-కరీంనగర్ క్రైం

6లో

అక్షర దివిటీలు.. అలిశెట్టి కవితలు

● సాహితీవేత్త డాక్టర్ కలువకుంట రామకృష్ణ



నాకు నచ్చిన పుస్తకం


ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రెండు దశాబ్దాలకు పైగా సాహిత్య సృజన, బోధనలతో నిరంతర ప్రయాణం చేస్తున్న సాహితీ యాత్రికుడు డాక్టర్ కలువకుంట రామకృష్ణ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజికళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. డిగ్రీలో ఉండగా సరస్వతీ శతకం రాసిన ఆయన సాహిత్య సాహిత్యం, అక్షర దీపాలు, ప్రేయనా చిరునామా, ఆలోక న, కలువకుంట నానీలు, హరితయా త్ర వంటి పుస్తకాలు రాశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా సామాజిక సేవా పురస్కారం పొందిన ఆ యన తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా రు. ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాల రచయితగా, సాహితీవేత్త గా, సమీక్షకుడిగా, విమర్శకుడిగా ఉన్న రామకృష్ణ అలిశెట్టి ప్రభాకర్ కవిత్వంతో పాటు అలిశెట్టి ఏడు కవితా ఖండికల సంపుటి తనకు నచ్చిందంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

అలిశెట్టి ప్రభాకర్ జనవరి 12, 1954న జన్మించి అదే తేదీన 1993న మృతి చెందారు. ఆయన రచించిన ఎర్ర పావురాలు, మంటల జెండాలు, చురకలు, రక్తరేఖ, ఎన్నికల ఎండమావి, సంక్షోభ గీతం, సిటీ లైఫ్ వంటి కవిత్వ సంకలనాలను కలిపి ఇటీవల అలిశెట్టి ప్రభాకర్ కవిత పేరుతో పుస్తకాన్ని ప్రచురించారు. సమస్త ప్రజల సమస్యలనే కవితా వస్తువులుగా తీసుకొని సంఘర్షణాత్మక సమకాలీనసమాజాన్ని చిత్రిక పట్టిన పుస్తకమిది. పాలరాతిబొమ్మైనా/పార్లమెంట్ భవనమైనా, వాడు చుడితేనే శ్రీకారం/వాడు కడితేనే ఆకారం అంటూ శ్రమ జీవుల ఔన్నత్యాన్ని ప్రశంసించాడు. పాఠ్యాంశంగా ఈ కవిత రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు చదువుకున్నారు. సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ ఏ దేశం శిరసు మీద/మోపిన/పాదాలైనా/హోదాలైనా సామ్రాజ్యవాదాలేనని సూటిగా కవిత్వ ప్రయోజనాన్ని తెలిపారు. గుండె నిండా బాధ/ కళ్లనిండా నీళ్లున్నప్పుడు/మాట పెగలదు అంటూ ఒక ఉద్వేగ భరిత సన్నివేశంలోకి తీసుకెళ్లాడు. ప్రభాకర్ రాసిన వేశ్య కవిత ప్రపంచ కవిత్వంలోనే ఒక విశిష్ట స్థానం పొందింది. తను శవమై/ఒకరికి వశమై/ తనువు పుండై/ ఒకరికి పండై/ఎప్పుడూ ఎడారై ఎందరికో ఒయాసిస్సై అంటూ శవం - వశం, పండు - పుండు వంటి చిన్న పదాల మార్పుతో నిప్పుకణికల్ని విసిరాడు. అసామాన్యంగా ప్రశ్నించే తత్వాన్ని ఈనాటి యువ కవులు అలిశెట్టి అక్షరం స్ఫూర్తిగా మలచుకోవాలి. బాధలే ముడి సరుకుగా కవిత్వం చిన్న అక్షరాల్లో తుపాకీ తూటాల్లా పేల్చిన అక్షర శతఘ్ని అలిశెట్టి. న్యాయాన్ని ఏకీలు కాకీలు/ విరగ్గొట్టు గల వాడే వకీలు అంటాడు. అలిశెట్టి సిటీలైఫ్ ఆంధ్రజ్యోతిలో వరుసగా ప్రచురితమైన మినీ కవితల సమాహారం. మర ణం నా చివరి చరణం కాదు అంటూ మరణించే దాకా కవిత్వా న్ని ధారలుగా కుమ్మరించి హఠాత్తుగా వెళ్లిపోయిన అలిశెట్టి కవిత్వం అజరామరం. మానవీయ విలువలకు చైతన్యానికి, సగటు జీవి ఎండిన డొక్కలను కవిత్వీకరించి మార్పు కోసం పరితపించిన ప్రభాకర్ కవిత్వాన్ని ప్రతి ఒక్కరూ తప్పక చదవాలి.




అలిశెట్టి ప్రభాకర్ కవితా సంపుటి

ముక్కుకు అందం ముక్కెర









ఆదివారం ప్రత్యేకం

హుజూరాబాద్ టౌన్: ఈతరం అమ్మాయి లు లిపిస్టిక్, నెయిల్ పాలిష్, మేకప్‌లతోపాటు ఇంకా తమ అందానికి మెరుగులు దిద్దుకోవడానికి ముక్కు పుడకలను ధరిస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల వారే ఎక్కువగా పెట్టుకునే ఈ సంస్కృతి ఇప్పుడు పట్టణాలలో కూడా అధికమవుతుంది. ఒకప్పుడు ముక్కు పుడక పెట్టుకోవడానికి నామోషీగా ఫీలయ్యే అమ్మాయిలు ఈ రోజు రకరకాల డిజైన్లవి ధరిస్తున్నా రు. అమ్మమ్మలు, నానమ్మలు ముక్కుపుడక పెట్టుకొని కనబడే వారు. దశాబ్దం క్రితం వరకు ముక్కుపుల్లలు అంటే ముక్కెర పెళ్లిళ్ల సందర్భంగా ధరించేవారు. ఇప్పుడు ముక్కు పుల్ల పెట్టుకోవడం అందులో రకరకాల డిజైన్లతో ధరించడం ఫ్యాషనైంది. చిన్నప్పుడు ముక్కు కుట్టించుకోవడానికి ఇష్టపడని అమ్మాయి లు ఇప్పుడు కుట్టించుకుంటున్నారు. కళాశాలలకు వెళ్లే యువతులతో పాటు మధ్య వయస్కులు కూడా ముక్కు పుల్లలు ధరి స్తున్నారు. మహిళల ఆసక్తి మేరకు వ్యాపారులు కూడా రకరకాల డిజైన్లతో కూడిన మక్కు పుడకలను అందుబాటులో ఉంచుతున్నారు. ఒకరాయిలేదా ఎక్కువ సంఖ్య రాళ్లతో పొదగబడిన ముత్యాలు, ఎనామిల్ రంగులతో గల రాళ్లు పొదిగిన ముక్కు పుల్లలు, పువ్వులు, ఆకులు, గుండ్రంగా ఉండే డిజైన్లతో పాటు రకరకాల డిజైన్లలోఅందుబాటులోఉన్నాయి.ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారుకొనుగోలు చేయడానికిసిల్వర్,గోల్డ్, ప్లాటినం, డైమండ్‌లలో కూడా లభిస్తున్నాయి. పెళ్లిళ్లలోవధువుతో పాటు ఇతర యువతు లు,మహిళ లుదరిస్తు న్నారు.ఏదేమైనా'ఓల్డ్ఈజ్‌గోల్డ్' అన్నట్లు నాటి ఫ్యాషనే నేడు యూత్ ఇష్టపడుతున్నారు.



ఫ్యాషన్‌గా ఉంటుందని...

● అనూష, డిగ్రీ విద్యార్థిని


ఫ్యాషన్‌గా ఉంటుందని పదో తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. గతంలో ఇష్టపడకపోయిన ఇప్పుడు అదే ఫ్యాషన్‌గా మారింది. సినిమాల్లో, టీవీ సీరియల్స్‌లో కూడా ఎక్కువ శాతం మహిళలుముక్కు పుడక ధరిస్తున్నారు.



ముక్కు పుడక ధరించడం ఇష్టం

● సమ్రీన్, డిగ్రీ విద్యార్థిని

8వ తరగతి నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. ముక్కు పుడక ముక్కుకు లేకపోవడంతో బోసిపోయినట్లు ఉంటుంది. తోటి స్నేహితులు ముక్కు పుల్ల ధరిస్తున్నారు. వారిలాగే ధరించాలని నాకు కూడా ఉంది.



సంప్రదాయ బద్ధంగా ముక్కు పుడక ధరిస్తున్నాను

● సింధుజ, డిగ్రీ విద్యార్థిని

తల్లిదండ్రులు చిన్నప్పుడు ముక్కుకు రంధ్రాలు చేయించారు. నాకు ఊహ తెలిసినప్పట్నుంచి ముక్కు పుడకను ధరిస్తున్నాను. చిన్నప్పుడు మామూలుగా ఉన్న ముక్కు పుడక ఇప్పుడు ఫ్యాషన్ అయ్యింది. దీన్ని ధరించడమంటే చాలా హ్యాపీ.



వేములవాడ ఆలయ సమాచారం

నేడు, రేపు లఘుదర్శనం

వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆది, సోమవారాలలో లఘుదర్శనం అమలు చేయనున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు గర్భాలయంలోకి ప్రవేశం నిలిపివేసి లఘుదర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.




వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 27వ తేదీ ఆదివారం నాడు నిర్వహించనున్న పూజల వివరాలు..

ఉ.3-45 మంగళవాయిద్యాలు
ఉ.4-00 సుప్రభాతం
ఉ.5-00 ప్రాతఃకాల పూజ
ఉ.6-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
ఉ.11-45 శ్రీస్వామివారికి మహానివేదన (దర్శనం లేదు)
మ.12-30 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
సా.6-00 ప్రదోశపూజ (లఘు దర్శనం)
సా.7-00 శ్రీస్వామివారి సర్వదర్శనం (లఘుదర్శనం)
రా.9-00 శ్రీస్వామివారి నిశిపూజ (లఘుదర్శనం)
రా.10-00 శ్రీస్వామివారి పవళింపు సేవ (దర్శనం లేదు)

పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు

● దారం శ్రీనివాస్‌రెడ్డి, ఆడిట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు

సుభాష్‌నగర్: 1-9-2004 నుంచి ఉద్యోగాలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేదు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు. సుప్రీంకోర్టు పెన్షన్ ఉద్యోగుల హక్కు అని ఏనాడో తీర్పు నిచ్చింది. 1-9-2004కు ముందు ఉద్యోగాలు పొందిన వారి పెన్షన్, గ్రాడ్యూటీ ప్రభుత్వం నిర్ణయిస్తుంది. తర్వాత ఉద్యోగం పొందిన వారి పెన్షన్ షేర్ మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల పే డీఏ నుంచి 10 శాతం నగదుతో పాటు పది శా తం నగదు కలిపి వివిధ సంస్థల్లో మదుపు చేస్తోంది. ఈ విధానంపై ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇవ్వ డం లేదు. ఈ ఉద్యోగులకు ప్రాన్ (పర్మినెంట్ రిటైర్డ్‌మెంట్ అకౌంట్ నంబర్) ను ప్రభుత్వం కేటాయించంది. ఈ ఖాతాలో 20 శాతం జమ అవుతుంది. దీ నికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఉద్యోగికి అందుతుంది. ఉదాహరణకు సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగి విధుల్లోకి చేరిన 5 సంవత్సరాల తర్వాత నుంచి ప్రాన్‌కార్డును జారీ చేశారు. 5 సంవత్సరాలకు సంబంధించిన డబ్బుఎంత జ మయిందనేది ఇంత వరకు ప్రభుత్వం స్పష్టం చేయడం లేదు.ఇలాంటి భద్రత, భరోసా లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.



ఉద్యోగి వాయిస్

గుండెపోటుతో కౌలు రైతు మృతి


ప్రభాకర్ (ఫైల్)

హుజూరాబాద్ రూరల్: అప్పులు తీర్చలేక గుండెపోటుతో కౌలు రైతు మృతి చెందాడు. రంగాపూర్ గ్రామానికి చెందిన బింగి ప్రభాకర్(42)అనే కౌలు రైతు గ్రామంలోనే మూడేకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పెట్టుబడుల కోసం సుమారు రూ.3లక్షలకు పైగా అప్పులు చేశాడు. పండించిన పంటలో దిగుబడి ఆశించిన మేరకు రాకపోవడంతో అప్పులు తీర్చలేక పోయాడు.

ఈ క్రమంలో చేసిన అప్పులు తీర్చలేక ఒత్తిడికిగురై గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య అన్నపూర్ణ, కూతుర్లు శ్రీదేవి, పావనిలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు తెలిపారు.

ఆత్మరక్షణకు, ఆత్మస్థైర్యానికి జూడో

●క్రీడలను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలి ● మున్సిపల్ కమిషనర్ శశాంక

కరీంనగర్ స్పోర్ట్స్: విద్యార్థుల ఆత్మరక్షణకు, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు జూడో క్రీడ దోహదపడుతుందని కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ శశాంక అన్నారు. శనివారం జిల్లా స్థాయి సబ్, జూనియర్ బాల బాలికల జూడో పోటీలను జిల్లా కేంద్రంలోని సాయి మానేరు పాఠశాలలో నిర్వహించారు. ఈపోటీల ప్రారంబోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో ఏదో ఒక క్రీడను ఒక భాగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. మానేరు విద్యాసంస్థల చైర్మన్, జిల్లా జూడో సంఘ అధ్యక్షుడు కడారు అనంతరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శరీరక, మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. జిల్లా జూడో సంఘ కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రాణించే క్రీడాకారులను సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. అనంతరం కమిషనర్ శశాంక స్టార్ట్ చెప్పి జూడో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూడో సంఘ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘ ఉపాధ్యక్షుడు టి రమేశ్‌రెడ్డి, డాక్టర్ బి మధుసూధన్ రెడ్డి, సిఎ నిరంజనాచారి, ప్రిన్సిపాల్ సీపీ జాన్సన్, జూడో కోచ్ రవిమాత్రే, సి మహేందర్, సుదర్శన్, ఎల్‌వి రమణ, జి సుధాకర్, శ్రీధర్, క్రాంతి, ఉదయ్, సత్యనారాయణ, కృష్ణలతో పాటు దాదాపు 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న శశాంక

'పెటా' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని 29న జిల్ల స్థాయి క్రీడా పోటీలను జిల్లా పెటా టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో అండర్-17 బాల బాలికలకు వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహిస్తామని పెటా టీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారి రవి, అంతడ్పుల శ్రీనివాస్‌లు తెలిపారు. బాలుర విభాగంలో హకీ, వాలీబాల్ పోటీలను, బాల బాలికల విభాగంలో అథ్లెటిక్స్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. గెలుపొందిన జట్లకు షీల్డులతో పాటు వ్యక్తిగత బహుమతులను అందిస్తామని తెలిపారు. కరీంనగర్ కొత్త జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పాఠశాలల జనన ధృవీకరణ పత్రం ఫోటో ఉన్నది, హెచ్‌ఎంతో ధృవికరించి తీసుకుని రావాలని సూచించారు. 28 సాయంత్రం 5 గంటల లోపు తమ జట్లు ఎంట్రీలను 9441878303, 9700517852 నంబర్లతో నమోదు చేసుకోవాలన్నారు.

అల్గునూర్ అక్రమ నిర్మాణాలపై హైకోర్టు నోటీసులు

●రక్షణ కల్పించాలని ఫిర్యాదు దారుడి విజ్ఞప్తి ● పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి: లోక్‌సత్తా

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: అల్గునూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 453, 501లలో పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మించారని, గ్రామానికి చెందిన వి శ్రీనివాస్ హైకోర్టులో ఫిర్యాదు చేయగా న్యాయమూర్తి ఎ రాంలింగేశ్వర్‌రావు, కేసు నెంబర్ 26304/17 ద్వారా, 37 మందికి కూల్చివేత నోటీసులు జారీ చేశారు. నెలలోగా సంజాయిషి ఇవ్వాలని హైకోర్టు పేర్కొంది. రాజీవ్ రహదారి విస్తరణలో భాగంగా నకిలీ లబ్ధిదారులకు నష్ట పరిహారం ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు రంగం సిద్ధం చేశారని ఆయన హైకోర్టుకు వెళ్లారు. లబ్ధిదారుల్లో కొందరు ఫిర్యాదుదారుపై దాడి చేశారని, దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని శ్రీనివాస్ జిల్లా పోలీస్ కమిషనర్‌కు వినతి పత్రం పంపారు. పంచాయతీ అనుమతులకు సంబంధించి రికార్డులు గ్రామ పంచాయతీలో లేవని పంచాయతీ కార్యదర్శి హైకోర్టుకు నివేదించడంతో లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైందని, సున్నితమైన ఈ విషయాన్ని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పోలీసు శాఖ అధికారులు సీరియస్‌గా తీసుకొని న్యాయం కోసం పోరాడుతున్న వారికి అండగా నిలవాలని లోక్‌సత్తా జిల్లా బాధ్యులు ఎన్ శ్రీనివాస్, ప్రకాశ్‌హోల్లా, ఆర్ చంద్రప్రభాకర్, కెఎస్ నారాయణ, ఎం గంగాధర్, ముజఫర్, చందర్, మనోహర్, తదితరులు ఒక ప్రకటనలో కోరారు.

గన్నేరువరం ఫిర్యాదుదారుకు న్యాయం చేయండి

గన్నేరువరానికి చెందిన పిప్పల్ల కనకయ్య తన స్వంత భూమిని అమ్ముకోగా, కుల సంఘాల నాయకులు తమకు తెలియకుండా ఎలా అమ్మారని తన కుమారున్ని కొట్టారని దాడి చేసి కొట్టిన వారిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయడం లేదని పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు లోక్‌సత్తా పేర్కొంది. స్థానిక పోలీసులు కేసు రిజిస్టర్ చేయనిచో మానవ హక్కుల కమిషన్‌కు వెళ్తామని లోక్‌సత్తా పేర్కొంది.

మెరుగు పెడతామని చెప్పి గొలుసులు చోరీ

మానకొండూర్: బంగారానికి మెరుగు పెడతామని మాయమాటలు చెప్పి పుస్తెలతాడు, గొలుసు, ఉంగరం గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. మానకొండూర్‌లోని ఈద్గా ప్రాంతానికి చెందిన ఉత్తం మమత, కనుకమ్మ, కొమురమ్మల వద్దకు ఇద్దరు గుర్తుతెలియని వక్తులు వచ్చి పుస్తెలతాడు, బంగారం గొలుసులకు మెరుగుపెడతామని చెప్పి చోరీ చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

వేడి నీళ్ళల్లో బంగారాన్ని కడుగుతామని పది నిమిషాలకు బంగారన్ని తీయలని చెప్పి వెళ్లిపోయినట్లు బాధితులు తెలిపారు. పది నిమిషాలకు పాత్రలో చూసే సరికి బంగారు ఆభరణాలు లేవని బాధితులు అరవడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

తిమ్మాపూర్ సీఐ కరుణాకర్‌రావు, ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి'

కరీంనగర్ టౌన్: 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్ మేరకు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర బాధ్యుడు, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రఘుశంకర్‌రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిర్వహించతలపెట్టిన ధర్నా, నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనకు ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమ సన్నాహక సమావేశంలో యుఎస్‌పీఎసీ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి కోహెడ చంద్రమౌళి సన్నాహక కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ సమావేశంలో డీటీఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి వి.రాజిరెడ్డి, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేడి చంద్రయ్య, బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కనుకయ్య, టీజీపీఈటీఎ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, టీఎస్‌పీటీఎ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఖలీలొద్దీన్, డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కె.నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి.తిరుపతి, సిహెచ్.రవీంద్రకుమార్, ఎం.డి.రజాక్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు సాంస్కృతిక సంస్థల, కళాకారుల సమైక్య ఆవిర్భావ దినోత్సవం

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల, కళాకారుల సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఉదయం 10 గంటల నుంచి వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు వైఎస్ శర్మ, మ్యాడారం రాజేశం ఒక ప్రకటనలో తెలిపారు. కళారూపాల ప్రదర్శన, కళాకారులకు ప్రశంసా పత్రాలు, సన్మానాలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలోని కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ

టవర్‌సర్కిల్: జడ్పీ ఆవరణలో శుక్రవారం హమ్ స్వచ్ఛంద సంస్థ, కళాంజలి ఎంపోరియం వారి సౌజన్యంతో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ తుల శ్రీనివాసరావు హజరై మట్టి వినాయకుడు పర్యావరణ స్నేహితుడు-మట్టి వినాయకుడే మహవినాయకుడు అన్నారు. మట్టి వినాయకులను ప్రతి ఏటా ఉచితంగా అందిస్తున్న హమ్ స్వచ్ఛంద సంస్థ కృషి అభినందనీయమన్నారు. ఆనంతరం పలువురికి మట్టి గణపతులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు దనపురి సాగర్,ఆకుతోట సహదేవ్, కె శ్రీనివాస్, బిసాయికృష్ణ, జె సతీష్, జశ్వంత్‌సింగ్, కెలక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, ముని గోపాల్, మనోజ్‌కుమార్, గిరిధర్‌లు పాల్గొన్నారు.



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

● ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో....

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి రాజేందర్, జిల్లా అధ్యక్షుడు పడమటింటి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మా ట్రాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఏడేళ్ళుగా మట్టి వినాయకులను తయారు చేయించి పంపిణీ చేస్తున్నామని, రోజురోజుకు ప్రజలు కూడా మట్టి వి నాయకులను పూజించే వారిసంఖ్య పెరుగడం హర్ష ణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా కోశాధికారి గుండ రాధా కిషన్, మంచాల సుధాకర్, యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎవి మల్లి కార్జున్, నాయకులు చింతకింది వేణు, రాకేశ్ కుమార్, ప్రశాంత్, ఏవీ సతీష్, గుండాల సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

● ప్రకాశంగంజ్‌లో....

ప్రకాశంగంజ్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ లక్ష్మీనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమానికి లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ జోనల్ ఛైర్మన్, జిల్లా కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు, ఎలగందుల మునీందర్ ముఖ్య అతిథిగా హాజరై మట్టి వినాయకులను పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ఉప్పల బాలరాజు, కొంజర్ల నవీన్, తనుగుల అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

30న జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు

కరీంనగర్ కల్చరల్: ఈనెల 30న ఎల్ఎండీలోని డైట్ కళాశాలలో నిర్వహించే జానపద నృత్య పోటీలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఎయిడెడ్ విద్యాసంస్థల నుంచి 8నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనుటకు అర్హులని డీఈవో రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి పాఠశాల నుంచి ఆరుగురు వి ద్యార్థుల గల బృందం నృత్య ప్రదర్శనలో పాల్గొనాలని పేర్కొన్నారు. పాల్గొనే పాఠశాలల నామినేషన్స్ డైట్ సీనియర్ లెక్చరర్ కె ఆనందంకు గాని డీసీఈబీలో గాని తెలియజేయాలని సూచించారు.

రక్తదానం చేసిన బీజేవైఎం నాయకుడు

కరీంనగర్ టౌన్: జ్వరం, అనారోగ్యానికి గురై నగరంలోని ఆపోలో రీచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన మామిడి రాముక్కకు అత్యవసరంగా రక్తం కావాలని డాక్టర్లు సూచించగా వారు బీజేవైఎం నగర అధ్యక్షుడు కచ్చు రవిని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశాడు. రవిని రోగి కుటుంబ సభ్యులు, బంధువులు, బీజేపీ నాయకులు బండి సంజయ్‌కుమార్, బేతి మహేందర్‌రెడ్డి,ప్రవీణ్‌రావు, దుబాల శ్రీనివాస్, బండ రమణా రెడ్డి, కటకం లోకేష్, ముజీబ్, బత్తిని మహేశ్‌గౌడ్ తదితరులు అభినందించారు.

పోపా కమిటీ ఎన్నిక

సుభాష్‌నగర్: పద్మశాలి అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పుట్ట శ్రీరాములు, గడ్డం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా గుండు జనార్దన్, కార్యదర్శిగా తుమ్మ పోచమల్లయ్య, సంయుక్త కార్యదర్శులుగా బోగ పరమేశ్వర్, వసంత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కొక్కుల గోవర్ధన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పి నర్సయ్య తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గణేశ్‌నగర్: నగరంలోని 11 కేవీ ఎస్సార్ఆర్ ఫీడర్ పరిధిలో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని స్తంభాలను ఏర్పాటు చేస్తున్నందున ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని టౌన్ ఏడీఈ పి.అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఫీడర్ పరిధిలోని విద్యానగర్, కొత్త యాస్వాడలో ఆ సమయంలో విద్యుత్ నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

టీకాపై అవగాహన ర్యాలీ

సుభాష్‌నగర్: శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని సాధన పాఠశాల విద్యార్థులతో కలిసి మీజిల్స్, రుబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు డి రవీందర్‌రావు, ఉపాధ్యక్షుడు ఆకుల వెంకన్న, ప్రసాదరావు, మధుసూదన్‌రెడ్డి, ఏనుగు రమేష్, రాజేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఈఈపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

సుభాష్‌నగర్: కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని క్వాలిటీ కంట్రోల్ విభాగంలో అసిస్టెంట్ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్ ఆత్మహత్యకు కారకుడైన ఈఈ రఘువీరారెడ్డిని సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో ఎస్సీ, ఎస్టీ ఇతర ఉద్యోగ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరాజ్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అంజయ్య, ఎస్సీఎస్టీ ఉపాధ్యా య సంఘం అధ్యక్షుడు మీసాల మల్లిక్, యునైటెడ్ ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు ఈగల మధుసూదన్, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ అధ్యక్షుడు భూమయ్య, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొల్కొండ శ్రీధర్, ఆలిండియా కాన్ఫడరేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రామస్వామి, సత్యం, బహుజన కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షుడు కూతురు రమేశ్‌తో పాటు వ్యవసాయ, రెవెన్యూ, మెడికల్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీకన్యకాపరమేశ్వరీ ఆలయంలో భగవద్గీత ప్రవచనాలు

కరీంనగర్ కల్చరల్: నగరంలోని అశోక్‌నగర్ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ఆదివారం నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు భగవద్గీతలోని ఐదవ అధ్యాయంపై శ్రీబ్రహ్మచారి అక్షయ చైతన్య ప్రవచనం చేస్తారని చిన్మయ మిషన్, శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని కోరారు.

22 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమాన

కరీంనగర్ క్రైం : మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన కేసుల్లో 22 మంది మందుబాబులకు శనివారం కరీంనగర్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం రాజు జైలుశిక్ష, జరిమానాలు విధిస్తూ తీర్పునిచ్చారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణ,రూరల్, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా కరీంనగర్, కరీంనగర్ మండలంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 22 మంది వాహనదారులను పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఇందులో నలుగురికి జైలుశిక్ష, జరిమాన విధించగా మరో 18 మందికి జరిమాన విధించారు. జైలుశిక్ష, జరిమాన విధించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌కు చెందిన నాయిని వీరభద్రయ్య, రామగుండంకు చెందిన ఎరికిల్ల ప్రభాకర్‌లకు మూడు రోజుల జైలుశిక్ష, నర్సంపేటకు చెందిన అక్కెపల్లి హరిప్రసాద్, పూదూరుకు చెందిన కొంరయ్యకు రెండు రోజుల జైలుశిక్ష, జరిమాన విధించారు. 22 మంది మందుబాబులకు 49,200 రూపాయల జరిమాన విధించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

కొత్తపల్లి: జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, హరితహారంలో ప్రజలందరు భాగస్వాములై విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పద్మనగర్‌లోని ఘనీకృత ఆంబోతుల వీర్య సేకరణ కేంద్రంలో కలెక్టర్, డైరీ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు, నగర పాలక సంస్థ కమిషనర్ శశాంక్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడవ విడత హరితహారం కార్యక్రమాన్ని జులై 12న ముఖ్యమంత్రి ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం హరితహారంలో 1.10 కోట్ల మొక్కలు నాటుటకు లక్ష్యంగా నిర్ణయించామని, ఇంతవరకు జిల్లాలో 50 లక్షలకు పైగా మొక్కలు నాటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల అనుకున్న స్థాయిలో మొక్కలు నాటలేకపోయామని, ప్రస్తుతం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున హరితహారం కార్యక్రమం వేగం పెంచుటకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు, నగర పాలక సంస్థ కమిషనర్ శశాంక్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు విక్రంకుమార్, పాల్గొన్నారు.


మొక్కలను నాటుతున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

సుభాష్‌నగర్: మథర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని శనివారం అలయన్స్ క్లబ్ ఆఫ్ మాత మానికేశ్వరి, వాసుదేవ ఆధ్వర్యంలో స్థానిక సుశృత క్యాన్సర్ హాస్పిటల్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్స్ ఇంటర్‌నేషనల్ జిల్లా గవర్నర్ కోల అన్నారెడ్డి, రీజయన్ ఛైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, సిద్దుల బాలకృష్ణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, జి సత్యనారాయణ, పి సతీష్‌కుమార్, కోల సంపత్‌రెడ్డి, ఈద కుమార స్వామి, అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై బీజేపీ హామీని నిలబెట్టుకోవాలి

సుభాష్‌నగర్: తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ తమ హామీని నిలబెట్టుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఎమ్మార్పీఎస్ (టీఎస్) ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు క్యాదాసు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు రామన్న, గుర్రాల శ్రీ నివాస్, కొడెపాక సారంగం, రాజేందర్, సుంకె సంపత్, సిరిసిల్ల నర్సయ్య, సుంకపాక ప్రభు, రామిళ్ళ లక్ష్మణ్, దేవునూరి ఇసాక్, చంద్రకంటి చంద్రయ్య, వడ్లూరి శ్రీనివాస్, దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

నేడు 'వేదాస్' కమిటీ ఎన్నికలు

కరీంనగర్ టౌన్: నగరంలోని శ్రీమహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లోఆదివారం విశ్వకర్మ ఎంప్లాయీస్ డెవలప్‌మెంట్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ (వేదాస్) చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల అడ్‌హక్ కమిటీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు వేదాస్ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, డాక్టర్ భద్రయ్య, కోశాధికారి చేపూరి అశోక్ విరాట్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్బన్ బ్యాంకు ఎన్నికలను వాయిదా వేయాలి

కరీంనగర్ టౌన్: బ్యాంకు ఎన్నికలకు సంబంధించి ప్రకటన చేయకుండా విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్‌ను వాయిదా వేయాలని కోరుతూ జిల్లా సహకార అర్బన్ అండ్ రూరల్ బ్యాంకుల సభ్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిహెచ్. జనార్దన్ బ్యాంకు చీఫ్ ఎన్నికల అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ప్రకటనలో తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిరుపతి



సుభాష్‌నగర్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సముద్రాల తిరుపతిని నియమిస్తూరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గడిపె రాములు ఉత్తర్వులు జారీ చేశారు.

అభివృద్ధి పనుల పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ రూరల్: ఈనెల 30న రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖమంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్‌ల చే ప్రారంభించనున్న అభివృద్ధి పనుల పోస్టర్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్‌లు శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రూ.1.26కోట్లతో మార్కెట్ నిధుల నుంచి నిర్మించనున్న రైతు బజార్‌కు మంత్రి శంఖుస్థాపన చేయనున్నన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ కొలిపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, పోరేడ్డి శంతన్‌రెడ్డి, కౌన్సిలర్లు చింత శ్రీనివాస్, ముత్యం రాజు, సర్పంచ్‌లు స్వరూప-సమ్మారావు, సుధాకర్, మార్కెట్ డైరెక్టర్లు పోచయ్య, ఉన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి

హుజూరాబాద్ టౌన్: విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ కృషి చేస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ పద్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రతాపసాయి గార్డెన్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ 1104 యూనియన్ డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను భవిష్యత్‌లో ప్రైవేట్ పరం చేసే అవకాశం ఉందన్నారు. అలాంటి వాటిని తిప్పి కొట్టే శక్తి 1104 యూనియన్‌కు ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు షాయిబాబు, జనార్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, జయాకర్, రమేష్‌బాబు, మహేందర్‌రావు, తిరుపతిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల అవతవకలకు పాల్పడిన బ్యాంకు మిత్రల తొలగింపు

ఇల్లందకుంట: ప్రతి నెల పింఛన్ పంపకంలో అవతవకలకు పాల్పడిన ఇద్దరు బ్యాంకు మిత్రలను తొలగించినట్లు ఐఆర్ఐక్స్ జిల్లా కో-ఆర్డినేటర్ వంశీధర్‌రావులు, శ్రావణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని సీతంపేట గ్రామంలో గత సంవత్సరం పాటు పింఛన్ పంపిణీ చేస్తున్న నాగరాజ్, మహిపాల్ వారిద్దరూ డబ్బులు ఇవ్వనిదే పింఛన్ ఇవ్వడం లేదంటూ వారం రోజుల క్రితం ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్థులందరూ ఆందోళన చేసిన విషయం విధితమే. దీనికి స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు శనివారం సీతంపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులను, బ్యాంకు మిత్రలను పిలిపించి బహిరంగంగా విచారణ చేపట్టారు. ఆ ఇద్దరూ లబ్దిదారుల వద్ద ప్రతి నెల రూ.50 నుంచి రూ. 100వరకు తీసుకున్న మాట వాస్తమేనని విచారణలో వెల్లడైందన్నారు. దీంతో జిల్లా అధికారులు ఆ ఇద్దరిని తొలగిస్తున్నట్లు వారు తెలిపారు. లబ్దిధారులు మా గ్రామ పింఛన్లు తమ గ్రామానికి చెందిన వ్యక్తితోనే పింఛన్లు పం పిణీ చేయాలని ప్రతి నెల సమీప గ్రామమైన బుజునూర్ గ్రామానికి వెళ్లి పింఛను తీసుకోవడం పండుటాకులకు ఇబ్బందులు తలెత్తున్నాయని మొరపెట్టుకున్నారు. పింఛను పంపిణీ వ్యక్తిని సీతంపేటంకు చెందిన గ్రామస్థునే నియమిస్తామని అధికారులు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు.

రెడ్డి జాగృతి కన్వీనర్‌ల నియామకం


ఒంటెల రాజిరెడ్డి...పైళ్ల వెంకట్‌రెడ్డి

హుజూరాబాద్ టౌన్: రెడ్డి జాగృతి హుజూరాబాద్ పట్టణ క న్వీనర్‌గా ఒంటెల రాజిరెడ్డి, కో -కన్వీనర్‌గా పైళ్ల వెంకట్‌రెడ్డిలను నియమిస్తున్నట్లు రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షు లు పోరెడ్డి శంతన్‌రెడ్డి తెలిపారు.

'వడతెగులుపై రైతులు ఆందోళన పడవద్దు'

ఇల్లందకుంట: పత్తి పంటకు సోకిన వడతెగులుపై రైతులు ఆందోళన పడవద్దని జేడీఏ వాసిరెడ్డి శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని శ్రీరాములపల్లె, ఇల్లందకుంట, రాచపల్లి, వనతడుపుల గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంటలకు వడతెగులు సోకగా వాటిని జేడీఏ వాసిరెడ్డి శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటకు సోకిన వడతెగులును మొదటి దశలో గుర్తించినట్లయితే దాని వివరణను పూర్తిగా అరికట్టవచ్చునన్నారు. దీని నివారణగా పత్తి చేనులో నీటి నిల్వలు లేకుండా రైతులు జాగ్రత్తలు చేపట్టాలని, వేర్ల వద్ద కాపర్‌యాక్సిక్లోరైడ్ 3గ్రాముల మందులో ఒక లీటరు నీటి చొప్పున పిచికారి చేయాలని, అదే విధంగా 19-19-19 10గ్రాములకు గాను లీటరు నీటిని, యూరియా 20 గ్రాములు ఒక లీటరు నీటిలో వారానికి రెండుసార్లు పిచికారి చేస్తే వడతెగులు నివారణను అరికట్టవచ్చునని ఆయన పేర్కొన్నారు.


సైదాపూర్, జమ్మికుంట, హుజూరాబాద్‌లో కొలువుదీరిన బొజ్జ గణపయ్య..

పూజలందుకోవయ్యా..బొజ్జ గణపయ్య

హుజూరాబాద్: హుజూరాబాద్ డివిజన్‌లో వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలు వినాయక విగ్రహాలను శుక్రవారం ప్రతిష్ఠించారు. పట్టణంలోని పలు వీధులలో వినాయక విగ్రహాలను నెలకొల్పారు. ఉత్సవ కమిటీ నాయకులు విగ్రహాలను కొనుగోలు చేసి ర్యాలీగా వెళ్లి విగ్రహాలను మండపాల్లో ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● హుజూరాబాద్ రూరల్‌లో...

హుజూరాబాద్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో గణనాథులు కొలువుదీరారు. గ్రామగ్రామాన, వాడవాడలో గణనాథులను ఉత్సవ కమిటీ, యూత్ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకకుండా ఉండేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● జమ్మికుంటలో...

జమ్మికుంట: వివిధ రూపాల్లో దర్సనమిచ్చే బొజ్జ గణప్పయ్యలు వాడవాడలా కొలువుదీరాయి. ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఆయా మండపాలను సర్వంగా సుందరంగా అలంకరించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణకాలనీ చౌరస్తాలో ప్రతిష్టించిన మండపంలో తామర ఆకులపై వినాయకుడు కొలువై ఉన్నట్లు దర్శనమిస్తుంది.

● జమ్మికుంట రూరల్‌లో...

జమ్మికుంట రూరల్: మండలంలోని గ్రామగ్రామాన వినాయకుడి విగ్రహాలు కొలువుదీరాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని గ్రామాల్లో మట్టి వినాయకులను ప్రతిష్టించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కొత్తపల్లి గ్రామంలో బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేష న్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహం 13.2 అడుగుల పొడువుతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఊరేగింపులో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిది దేశిని కోటి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● వీణవంకలో...

వీణవంక: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో వినాయకులను ప్రతిష్టించారు. గణపతి మండపాలు విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా అలంకరించారు గ్రామాల్లో ప్రజాప్రతినిదులు నాయకులు యూత్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యాక్రమంలో ఎంపీపీ కర్ర జయ, జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, టీడీపీ మండలాధ్యక్షుడు గంగాడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నల్ల కొండాల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు బత్తిని నరేష్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

● ఇల్లందకుంటలో...

ఇల్లందకుంట: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గణపతి నవరాత్రోత్సవాలలో భాగంగా వినాయకున్ని ప్రతిమలను ఘనంగా ప్రతిష్టింపజేశారు. దీంతో అన్ని గ్రామాలలోని పుర వీధులు వాడవాడలా గణనాధుడు కొలువు దీరాడు.

● సైదాపూర్‌లో...

సైదాపూర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని పలు వీధుల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బొజ్జ గణపయ్య కొలువు దీరారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతి విగ్రహాలను తీసుకువచ్చి మంత్రోచ్ఛరణాల మధ్య ప్రతిష్టించారు. మహిళలు, చిన్నారులు మంగళ హరతు లు, నైవేధ్యాలతో మండపాల వద్దకు చేరుకొని వినాయకునికి నైవేద్యం సమర్పించారు. మండంలోని పలువురు ప్రజాప్రతినిధులు గణ నాయకుణ్ని దర్శించుకున్నారు.



వీణవంక, ఇల్లందకుంటలో పూజలందుకుంటున్న బొజ్జ గణపయ్య

అలరించిన ప్రెషర్స్ డే వేడుకలు

హుజూరాబాద్ రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలో గల వీఎస్సార్ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎం తగానో అలరించాయి. అనంతరం సీఐ రవికుమార్‌ను కళాశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల హెచ్‌వోడీ రాజేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.


సీఐ రవికుమార్‌ను సన్మానిస్తున్న కళాశాల యజమాన్యం

రైతులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

● సాదాబైనామాల ప్రక్రియ వేగవంతం చేయాలి ● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం రైతులను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భాజపా మండల శాఖ అధ్యక్షుడు ఉప్పుల రమేష్ ఆధ్వర్యంలో సాదాబైనామాల ప్రక్రియ వేగవంతం చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి హాజరై మా ట్లాడారు. నూతనంగా ఏర్పడిన ఇల్లందకుంట మండలంలో సాదాబైనామాల దరఖాస్తులు 9,647 రాగా అందులో కేవలం 2140 దరఖాస్తులు మాత్రమే విచారణ చేపట్టామన్నారు. విచారణ పూర్తయిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని రైతుల వద్ద పాస్‌పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకు అధికారులు రుణాలు అందజేయడంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల్లో ఆదరణ లభిస్తుందని 2019లో జరిగే ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లు సాధించి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన కారులను విరమింపజేశారు. కార్యక్రమంలో జల్లా ప్రధాన కార్యదర్శులు కనమళ్ల గణపతి, నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రబెల్లి సంపత్‌రావు, వెంకట్‌రెడ్డి, నాయకులు రాజేందర్, జీడి మల్లేష్, గూడూరి శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌గౌడ్, రమేష్, ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి, కుమార్, రాజు, రవీందర్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

నేవీ ఉద్యోగాలకు డ్రీమ్ విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ రూరల్: మండలంలోని బొమ్మకల్ గ్రామం లోని డ్రిమ్ డిఫెన్స్ అకాడమీకి చెందిన కె వంశీధర్‌రెడ్డి, ఎస్‌కె షకీల్, ఎ ప్రసన్నకుమార్, కెప్రశాంత్‌రెడ్డి, కెరజని కాంత్‌లు విశేష ప్రతిభ కనబరిచి ప్రభుత్వ నేవీ ఉద్యోగాలను సాధించడంతో వారిని అకాడమీ చైర్మన్ ఎన్ వెంకట్‌రెడ్డి వారిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ యువకులు చిన్న వయస్సులోని కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరడంతో పాటు దేశ రక్షణకు భాగస్వాములు కావడం గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జై బోలో గణేశ్ మహారాజ్‌కీ..

- ఘనంగా ప్రతిష్ఠాపన పూజలు
- వాడవాడల గణనాథుని మండపాలు
- వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



రాంనగర్‌లో భక్తి గీతాలు,భజనలు ఆలపిస్తున్న కళాకారులు

కరీంనగర్ కల్చరల్: డప్పు చప్పుళ్ళ, నృత్యాలు. వివిధ రూపాయల్లో వినాయక మూర్తుల తరలింపు.. మహిళల మంగళహారతులు.. చిన్నారుల కేరింతలు.. ప్రతిష్ఠాపన పూజలు.. పాటల మోతలు.. గణేశుని నామస్మరణలు.. భజనలు, భక్తి పారవశ్యం నడుమ శుక్రవారం నగరమంతా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒకే వీధిలో 7 నుంచి 8 వరకు వినాయకమూర్తులను నిలుపగా వాటిని తీసుకువచ్చేట ప్పుడు సందడి నెలకొంది. భక్తిపాటలు, భజనలు, పురోహితుల పూజలతో నగరమంతా మార్మోగింది. నిర్వాహకులు 9 రోజుల కార్యక్రమాలు, ప్రసాద వితరణల వివరాలు తెలిపారు. పలుచోట్ల భారీ సైజుల్లో ఉన్న వినాయకులను క్రేన్‌ల సాయంతో నెలకొల్పారు. విద్యుద్దీపాలు, ప్రత్యేక హంగులతో మంటపాలను తీర్చిదిద్ది అందరి దృష్టిని ఆకర్షించారు. నగరంలోని ఆలయాల్లో కూడా విఘ్నేశ్వర మూర్తులను ప్రతిష్ఠించి పూజలు జరిపారు. ప్రకాశం గంజ్‌లోని వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ, గంజ్‌వర్తక సంఘం ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన మంటపంలో భారీ గణనాథునికి భక్తులు పూజలు జరిపారు. భారులు తీరి వినాయకున్ని దర్శించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ హాజరై పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గంగులకమలాకర్ మాట్లాడుతూ గణపతి దయతో తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో రోడ్లు టిప్‌టాప్‌గా తయారై కరీంనగర్ రూపురేఖలేమారుతాయని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కమల్‌జిత్ కౌర్, మేయర్ సతీమణి గోల్డి బల్బీర్‌కౌర్, గొరిశెట్టి మునిందర్, ఎలగందుల మునిందర్, పెద్ది రమేష్, వంగలరమేశ్, ఆలయ, వర్తక కమిటీ సభ్యులు, వ్యాపారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. టవర్‌సర్కిల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ గణనాథున్ని ఏర్పాటు చేయగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటీ మేయర్ హాజరై పూజలు చేశారు.ఈకార్యక్రమంలో వంగల రమేశ్, వరాల జ్యోతి నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. పాతబజార్ ఒకటవ నెంబర్ వినాయకుని వద్ద ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటీ మేయర్ హాజరై పూజలు చేశారు నాయకులతో పాటు భక్తులు నగరవాసులు పాల్గొన్నారు. 41వ డివిజన్ రాంనగర్‌లో సత్యనారాయణ స్వామి, అభయాంజనేయ స్వామి ఆలయం ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మంటపం వద్దకార్పొరేటర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ పూజలు నిర్వహించారు. తొలిరోజు అదిలాబాద్ అంజన్న భజన బృందం భక్తి పాటలు, భజనలు పరవ శింపజేశాయి. ఈ కార్యక్రమంలో మట్టి విగ్రహ దాత వైద రాజమల్లయ్య ఆలయ కమిటి చైర్మన్ కిరణ్‌కుమార్, మల్లికార్జున రాజేందర్, భక్తులు పాల్గొన్నారు.శాస్త్రి రోడ్‌లో ఏర్పాటు చేసిన అతిపెద్ద వినాయకుడు అందరి దృష్టిని ఆకర్షించాడు. చైతన్యపురి మహాశక్తి దేవాలయంలోవిఘ్నేశ్వరమూర్తి ప్రతిష్ఠాపన పూజల్లో ఆలయ నిర్వాహకుడు బండి సంజయ్‌కుమార్, అర్చకులు కొరిడె శ్రీధరశర్మ,కొరిడె శ్రీ నివాసశర్మ, వంశీకృష్ణామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు. సరస్వతినగర్ వీధి నెంబర్ ఒకటిలో మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి పూజలు జరిపారు.ఈకార్యక్రమంలో నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె రామస్వామి, పి రాజు, ఉపాధ్యక్షుడు మోతె కనకయ్య, సిహెచ్ శ్రీధర్, రవి, ఓదెలు, అనిల్, సురేష్, సునీల్, రాజేశ్, భరత్, శివ, శ్రీనివాస్, సచిన్, శ్రావణ్, సాయిశివ, మహేశ్, శ్రీకాంత్, మనోహర్, పాల్గొన్నారు. బోయవాడ వినాయుడిని వద్ద జరిగిన పూజల్లో మాజీ మేయర్ డిశంకర్ పాల్గొన్నారు.రాంనగర్, మంకమ్మతోట, జ్యోతినగర్, బోయవాడ, కోతిరాంపూర్, గణేష్ నగర్, కమాన్‌రోడ్, అశోక్ నగర్, పాతబజార్, కోర్టు, మంచిర్యాల చౌరస్తాలు, విద్యానగర్, కార్ఖానగడ్డ, తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన భారీ వినాయక మూర్తుల వద్ద ఆయా ప్రాంతాల వాసులు ప్రజలు పూజలు నిర్వహించారు.

దాసాంజనేయ స్వామి దేవాలయంలో...

కరీంనగర్ అర్బన్ : పద్మనాయక వెల్మ సంఘం ఆధ్వర్యంలో పద్మనాయక వృద్ధాశ్రమం ఐరుకుల్లలో శుక్రవారం వినాయక చవితి సందర్భంగా దాసాంజనేయ స్వామి దేవాలయంలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవ కార్యక్రమం విగ్రహ ప్రతిష్ఠ గావించి ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి ప్రవీణ్‌రావు పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో అధ్యక్షుడు కాసుగంటి లక్ష్మన్‌కుమార్, ఉపాధ్యక్షుడు జువ్వాడి మన్‌మోహన్‌రావు, కోశాధికారి బుద్ధినేని గోపాల్‌రావు, కార్యవర్గ సభ్యులు రామగిరి శ్రీనివాసరావు, నిమ్మనేని భీంరావు, బోయినిపల్లి నర్సింగరావు, జువ్వాడి అమరేందర్‌రావు, ఆలూరి ఆనందరావు, సుంకిశెల ప్రభాకర్‌రావు, మాదాడి శ్రీనివాసరావు, బొంపెల్లి యాదగిరిరావు, బోయినిపల్లి గీత, వృద్ధాశ్రమ సూపర్‌వైజర్ శ్రీహరిరావు, అకౌంటెంట్ గోపాల్‌రావు, పాల్గొన్నారు.



ప్రకాశం గంజ్ వినాయక మండపం వద్ద భక్తుల సందడి



బోయవాడ గణపతి వద్ద భక్తుల సందడి



సీతారాంపూర్‌లో...

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రమేశ్



జవ్వాజి రమేశ్

కరీంనగర్ టౌన్: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగులమల్యాల గ్రామానికి చెందిన జవ్వాజి రమేశ్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. గత 25 ఏళ్ళుగా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలో ప్రాతినిధ్యం కల్పించడం సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తానని రమేశ్ తెలిపారు. తనను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మన్, రాష్ట్ర అధికారప్రతినిది బండి సంజయ్‌కుమార్‌తోపాటు జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

కరీంనగర్ టౌన్: గణేశ్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను నగర పాలక సంస్థ కమిషనర్ కె.శశాంక, కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజాగౌడ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఎల్ఎండీ కాలనీతోపాటు ఎస్సారెస్పీ కెనాల్, మానకొండూర్ చెరువుల వద్ద నీటి నిలువలు, నిమజ్జన ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

- **మార్కెట్‌లో పారిశుధ్య పనుల పరిశీలన**

నగరంలోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో పారిశుధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక, సానిటరీ సూపర్‌వైజర్ రాజమనోహర్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. కమిషనర్ వ్యాపారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నిధుల దుర్వినియోగం, మోకాపై విచారణ చేపట్టాలి

సుభాష్‌నగర్: మండలంలోని రేకుర్తి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఇచ్చిన ఫిర్యాదును వాగ్మూలం తీసుకుని, రికార్డులను తీసుకెళ్ళారే కాని మోకాపై తనిఖీ చేస్తేనే నిజాలు బయటపడతాయని వార్డు సభ్యుడు దుర్గం మనోహర్ శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. విచారణకు వచ్చిన ప్రత్యేకాధికారి, ఫిర్యాదుదారుని వాంగ్మూలం, సర్పంచ్, కార్యదర్శి వాంగ్మూలాన్ని నమోదు చేసుకుని రికార్డులను సీజ్ చేశారని, రికార్డులలో ఉన్న పనులపై పీపలప్ ఎంక్వైరీ చేయాలని కోరారు. అలా చేసినట్లయితే అధికార దుర్వినియోగం బయటపడుతుందని పేర్కొన్నారు.చేయని పనులకు తప్పుడు ఎంబి రికార్డులు చేసిన ప్రభుత్వ అధికారుల అధికార దుర్వినియోగం కూడా బయటపడుతుందని తెలిపారు.

జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో
పట్టణ స్థాయి క్రీడా పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగాజిల్లా క్రీడాశాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడాపోటీల ను నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం హాకీపోటీలను, 29న బాస్కెట్‌బాల్, కెనోయింగ్, కయాకింగ్, జిమ్నాస్టిక్స్‌జూడో, స్విమ్మింగ్, రెజ్లింగ్, యోగా పోటీలను పట్టణ స్థాయిలో నిర్వహిస్తున్నామని ఇన్‌చార్జి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆయా తేదీలలో ఉదయం 9 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని కోరారు.

గిద్దె పెరుమాళ్ళ ఆలయంలో పూజలు

కరీంనగర్ కల్చరల్: నగరంలోని కోతిరాంపూర్‌లోని ప్రాచీన గిద్దె పెరుమాళ్ళ దేవాలయంలో శుక్రవారం వినాయక చవితి సందర్భంగా విశేష పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కలర్ సత్తన్న, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామడుగు:మండలంలో దేశరాజ్‌పల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన ఎడమ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు మండల మహిళారెడ్డి సంఘం అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న పరామర్శించారు. రూ 2వేల ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట సంఘం ఎడమ మౌనిక, భాగ్య లక్ష్మి తదితరులు ఉన్నారు.

30న మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలు

కరీంనగర్ రూరల్: మండలంలోని దుర్శేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో ఈనెల 30, 31న మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ మండల విద్యాధికారి చక్కారెడ్డి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అండర్-14, 17 విభాగాలలో ఎంపిక నిర్వహించడంతో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల జట్టుకు ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు.

నేడు తెలంగాణ జాగృతి కవి సమ్మేళనం

కరీంనగర్ కల్చరల్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కవిసమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నంది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ తెలిపారు. శనివారం జాగృతి కార్యాలయంలో జరిగిన సమావేశంలోవారు మాట్లాడారు. తెలంగాణ ప్రధానాంశంగా బాల్యం, జీవన విధానం, కళలు, ప్రకృతి, ఊరు అంశాలపై కవిత్వం సమర్పించాలని కోరారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా ప్రమీల

కరీంనగర్ అర్బన్ : జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా ప్రమీలను నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలుచెర్లపద్మ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరేళ్ళ శారద, పీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్, మాజీమంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే కెసత్యనారాయణగౌడ్, డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయం, ఎమ్మెల్సీ టిసంతోష్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గందెమాధవికి, అధ్యక్షురాలు చెర్ల పద్మకు కృతజ్ఞతలు తెలిపారు.

'జాక్టో' కలెక్టరేట్ నిరసన ప్రదర్శన పోస్టర్ విడుదల

కరీంనగర్ టౌన్: సీపీఎస్ రద్దు కోసం జాక్టో ఆధ్వర్యంలో ఈనెల 28న కలెక్టరేట్ ముందు భోజన విరామ సమయంలో నిర్వహించతలపెట్టిన నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన పోస్టర్‌ను శనివారం జాక్టో ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటుకం రమేష్, సుంకెశీల ప్రభాకర్‌రావు, పీఆర్‌టీయుటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లెపాటి వేణుగోపాల్‌రావు, చొల్లేటి శ్రీనివాస్, టీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. మోహన్‌నాయక్, ఎం.ఎ.ఖాద్రీ, టీడీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్.రాజమౌళి, రాష్ట్ర కౌన్సిలర్ కోలరాజ మల్లు, కె.కిషన్‌రావు, వి.వెంకటస్వామి, కె.రామస్వామి, పి.కిషన్, వి.సంతోష్‌కుమార్, రమేశ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా వారు మా ట్లా డుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తలపెట్టిన నిరసన ప్రదర్శనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదాలకు నిలయాలుగా రైస్‌మిల్లులు

- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో స్థానికులు, ప్రయాణికులు

మానకొండూర్: మానకొండూర్ సమీపంలోని రైస్ మిల్లులు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారాయి. రైసుమిల్లుల నుంచి వచ్చే ఊక కళ్లల్లో పడడంతం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయంపై తగిన చర్యలు చేపట్టాలని ఎన్ని సార్లు చెప్పినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు, ప్రయాణికులు ఆరో పిస్తున్నారు. మండలంలోని మానకొండూర్, సదాశివపల్లి గ్రామాల్లోని వరంగల్-రాయపట్నం ప్రధాన రహదారికి ఇరువైపుల సుమారు 50కి పైగా రైసు మిల్లులున్నాయి. మిల్లులోని పొగ గొట్టాల ద్వారా ఊక కూడా వస్తూ ప్రయాణికుల కళ్లలో పడుతోంది. దీంతో ప్రమాదాలు జరిగి పలువురు వాహనదారులు చనిపోయిన సంఘటనలు న్నాయి. రైసు మిల్లులను నిర్మించేటప్పుడు పాటించాల్సిన నిబంధనలను యజమానులు తుంగలో తొక్కడంతో పొగ గొట్టాల ద్వారా ఊక వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి రైస్‌మిల్లుల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

● దుర్వాసన భరించలేకపోతున్నాం..

- మహమూద్ అలీ, స్థానికుడు



మానకొండూర్‌లోని రైసుమిల్లుల నుంచి వచ్చే మురుగు నీరు నిల్వ ఉండడంతో భరించలేని దుర్వాసన వస్తోంది. మురుగునీటి గుంతల్లో దోమలు పెరిగి రోగాల భారిన పడుతున్నాం.

● ఊక కళ్లల్లో పతుతోంది..

- కోంద్ర సందీప్, వాహనదారుడు



రైసుమిల్లులోని పొగ గొట్టాల నుంచి వచ్చే ఊక ప్రయాణికుల కళ్లలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రైస్‌విల్లుల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలి.

మామిడి మొక్కల పంపిణీ

మానకొండూర్: మండలంలోని లలితాపూర్‌లో స్థానిక సర్పంచ్ మర్రి కవిత గ్రామస్థులకు మామిడి మొక్కలు పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా గ్రామానికి 200 మామిడి మొక్కలు మంజూరవగా సర్పంచ్ శనివారం రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హేమలత, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ ఆహార భద్రత మిషన్ కార్యక్రమం



మొక్కజొన్నను పరిశీలిస్తున్న అధికారులు

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి, మల్లాపూర్ గ్రామంలోని రైతుల మొక్కజొన్న ప్రదర్శన క్షేత్రాలను జిల్లా జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సుధీర్, టెక్నికల్ అసిస్టెంట్ సాయినాధ్‌లు సందర్శించారు. జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా రైతులకు, సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎఈవో స్వామి, రైతులు పాల్గొన్నారు.

అదనపు వరకట్న వేధింపులపై కేసు నమోదు

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్‌కు చెందిన సుంకం రాంరెడ్డి(44)పై అదనపు వరకట్న వేధింపులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బిల్లా కోటేశ్వర్ శనివారం తెలిపారు. అదనపు వరకట్నం కోసం తన భర్త వేధిస్తున్నాడని రాంరెడ్డి భార్య అంజలి(39) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో 12 మందికి గాయాలు

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి 12 మందిని గాయపర్చింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నిందితుడి అరెస్టు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని పాపయ్యపల్లె గ్రామానికి చెందిన ఉడిగె రాజు అనే నిందితుడిని శనివారం మొలంగూర్ క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఎల్ శ్రీను తెలిపారు. రాజు కొత్తగట్టులో బైక్‌ను ఎత్తుకెళ్లిన కేసులో నిందితుడని ఆయన తెలిపారు. గతంలో కూడా కేశవపట్నంలో సైకిళ్ల దొంగతనాలకు కూడా పాల్పడినట్లు ఆయన తెలిపారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా గతంలో కరెంట్ మోటార్లు ఎత్తుకెళ్లిన సంఘటనలో కూడా ప్రధాన నిందితుడిగా ఆయన పేర్కొన్నారు. భార్యను వరకట్నం గురించి వేధించి, హింసించిన సంఘటనలో గతంలో జైలుకు వెళ్లినట్లు ఆయన వివరించారు.

తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన





రేకొండలో పత్తిచేనును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి రంజిత్‌రెడ్డి, మొగి పురుగు సోకిన వరి చేను

చిగురుమామిడి: మండలంలోని రేకొండలో పత్తిని ఆశించే తెగుళ్ల నివారణపై ఏవో కేతిరి రంజిత్‌రెడ్డి రైతులకు శనివారం అవగామన కల్పించారు. ఆయన మాటా ్లడుతూ పత్తిపంటకు నల్లబొమ్మిడితో పాటు తెల్లపురుగు సోకాయని రైతులు ఫిర్యాదు చేశారన్నారు. రైతులు వ్య వసాధికారుల సూచనలు పాటించి పంటలను కాపాడుకోవాలని సూచించారు. అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోవద్దని తెలిపారు. ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ దుడ్డెల లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

● వరి చేనుకు మొగి పురుగు

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో సాగుచేసిన వరి చేనుకు మొగి పురుగు సోకింది. మొదటి దశలో సాగు చేసిన వరిచేనుకు ఈ సీజన్లో మొగి పరుగు సోకడంతో చేను అక్కడక్కడా ఎర్రబడి ఎండిపోతోందని రైతులు తెలిపారు. క్రిమిసంహారక మందులు వాడినా ఫలితం ఉడడం లేదన్నారు. అధికారులు గ్రామంలో సందర్శించి మొగి పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ తరగతులు నిర్వహించాలని వారు కోరుతున్నారు.

● చేను ఎండిపోతుంది..

- మోతె ఎల్లారెడ్డి, రైతు, కన్నాపూర్



మొగిపురుగు సోకడంతో వరి చేను అక్కడక్కడా ఎర్రబడి ఎండిపోతుంది. మందులు వాడినా ఫలితం లేదు. మొదటి దశలో వేసిన వరికి మాత్రమే మొగి పురుగు సోకింది. అధికారులు గ్రామంలో పర్యటించి మొగి పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించాలి.

ఘనంగా వినాయక చవితి

తిమ్మాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుడి విగ్రహాలను ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ప్రజలు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు చూసుకోవాలని ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

చిగురుమామిడి: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం గణనాథుల విగ్రహాలు కొలువుదీరాయి. భక్తులు ప్రత్యేకపూజలు చేశారు.

శంకరపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితిని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు కేశవపట్నం, తాడికల్, మొలంగూర్, మెట్‌పల్లి, లింగాపూర్. కన్నాపూర్, ముత్తారం తదితర గ్రామాల్లో భక్తులు గణనాథులతో పెద్దఎత్తున ఉరేగింపుగా తీసుకువచ్చి మండపాల్లో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో ఛైర్మన్లు, టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గణనాథులు కొలువుదీరారు. నవరాతోత్స్రవాలను పురస్కరించుకుని మండలంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని పెట్టామని యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరి సురేష్ అన్నారు. వాతావరణం రంగులతో కాలుష్యం కాకకుండాప్రతి ఒక్కరు బాధ్యతలు చేపట్టాలన్నారు.









తిమ్మాపూర్, ఉల్లంపల్లి, గన్నేరువరం, శంకరపట్నంలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

నిధుల మంజూరుకు కేంద్ర మంత్రి హామీ

- బీజేపీ నాయకులు హర్షం

చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లి గ్రామ శివారు నుంచి ముదిమాణిక్యం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరుచేస్తానని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చినట్లు ఎంపీటీసీ జక్కులరమ-రవీందర్, కోఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫ్ శనివారం తెలిపారు. సెప్టెంబర్ 10న గ్రామాల్లో పర్యటిస్తానని ఆయన తెలిపారన్నారు. మండల కేంద్రానికి రవాణా సౌకర్యం ఇబ్బందులు పడుతున్నామని బీజేపీ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రంతోపాటు ఇంజనీరింగ్ అధికారుల ఎస్టిమేట్ కాపీని సైతం శుక్రవారం హైదరాబాద్‌లో అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బండి ఆదిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు

మానకొండూర్: మండలంలోని సదాశివపల్లి, గట్టుదుద్దెనపల్లి, అన్నారం, దేవంపల్లి, వన్నారం, ఖాదర్‌గూడెం, కొండపల్కల గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాళ్ల వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిట్టల మధు తెలిపారు. సదాశివపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా మాచర్ల తిరుపతి, మహమ్మద్ షేక్‌మీర్, యూత్ అధ్యక్ష కార్యదర్శులుగా మహేందర్, మాచర్ల సంపత్, గట్టుదుద్దెనపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా కనుక రాజేశం, యండీ అజీం, అన్నారం అధ్యక్ష కార్యదర్శులుగా మేడి శ్రీనివాస్, చిలువేరు భరత్, యూత్ అధ్యక్ష కార్యదర్శులు రామగిరి సారయ్య, మార్క శ్రీనివాస్, దేవంపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా వరహాల చారి, ఇజ్జగిరి రమేశ్, యూత్ అధ్యక్ష కార్యదర్శులుగా గుండా నవీన్, మంద రమేశ్, వన్నారం బాకారపు తిరుపతి, బాకారపు కొమురయ్య, ఖాద్యూర్‌గూడెం గాలి కొమురయ్య, జి కొమురయ్య, యూత్ విభాగం జిల్లెల్లా సదానందం, కొండపల్కల అధ్యక్ష కార్యదర్శులుగా కేసిరెడ్డి రాఘవరెడ్డి, గుర్రాల రామకృష్ణారెడ్డి, యూత్ విభాగం మ్యాకల వెంకట్‌రెడ్డి, సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు వారు తెలిపారు.

గ్రానైట్ తవ్వకాల్లో పేలుడు పదార్థాలు

శంకరపట్నం: మండలంలోని మక్తా, ముత్తారం, మొలంగూర్ గ్రామాల సరిహద్దులో చేపట్టిన గ్రానైట్ తవ్వకం పనుల్లో శనివారం పేలుడు పదార్థాలు ఉపయోగించినట్లు స్థానికులు తెలిపారు. మధ్యాహ్నమే గుట్టపై పేలుడు సంభవించడంతో భయపడ్డామన్నారు. పోలీసుల కళ్లు కప్పి నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పేలుడు పదార్థాలు ఉపయోగించడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గ్రానైట్ తవ్వకంలో పేలుడు పదార్థాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



పేలుడు పదార్థాలు వినియోగిస్తున్న క్వారీ

● అధికారులు చర్యలు చేపట్టాలి..

- పంజాల రాజయ్యగౌడ్, సర్పంచ్, ముత్తారం

గ్రానేట్ తవ్వకంలో పేలుడు పదార్థాలను ఉపయోగికుండా అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించరాదరు. పేలుడు పదార్థాలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. నివారణకు అధికారులు శ్రద్ధ వహించాలి.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

తిమ్మాపూర్: బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణలో చీరల పంపిణీ చేస్తున్నట్టు కేసీఆర్ ప్రకటించడాన్ని హర్షిస్తూ మండలంలోని మహాత్మానగర్‌లో జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేదలకు కుల, మతాలకతీతంగా బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కేసీఆర్ అన్ని వర్గాల వారికి మేలుచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొన్నాల భూలక్ష్మి, సర్పంచ్‌లు గడ్డం సుగుణ, బొజ్జ తిరుపతి, ఎంపటీసీ చిందం విజయలక్ష్మి, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మాతంగి లక్ష్మణ్, నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఇనుకొండ యాదవరెడ్డి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పేద మహిళలకు బతుకమ్మ చీరలు

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎస్పీ సింగ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, తదితరులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయల విలువచేసే కోటి 40 లక్షల మంది పేద మహిళలకు బతుకమ్మ చీరెలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఎస్పీ సింగ్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులతో దసరా చీరల పంపిణీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారీగా, గ్రామాల వారిగా గోదాములను బతుకమ్మ చీరెలు నిల్వ చేయుటకు గుర్తించి వెంటనే వివరాలు పంపాలని ఆదేశించారు. సెప్టెంబర్ 15లోగా అన్ని జిల్లా గోదాములకు బతుకమ్మ చీరలను పంపిస్తామని, వాటిని 16, 17 తేదీలలో గ్రామాలలోని గోదాం పాయింట్లకు పంపించాలని సూచించారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో బతుకమ్మ చీరల పంపిణీ మొత్తం పూర్తి చేయాలని చీఫ్ సెకరెట్రీ కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ చీరల పంపిణీ ఎన్నికల విధానం మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులచే పంపిణీ పారదర్శకంగా చేయాలని ఆదేశించారు. పంపిణీ కేంద్రాలను గుర్తించాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వివరాలను గ్రామాల్లో, పట్టణాలలో, వార్డులలో రెండు మూడు రోజుల ముందు నుంచి విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. పంపిణీ విధానంపై పర్యవేక్షణ టీంలను ఏర్పాటు చేయాలని సూచించారు. చౌక ధరల దుకాణాల జాబితా ప్రకారం రేషన్ కార్డుల్లో 18 ఏళ్ల నిండిన మహిళలందరు బతుకమ్మ చీర పొందేందుకు అర్హులని తెలిపారు. ఈపంపిణీ సమయం లో లబ్దిదారులు ఆధార్ కార్డు, ఇతర ఏదేని గుర్తింపుకార్డుల తప్పకుండా వెంట తీసుకొని రావాలని, వారికే చీరలు ఇచ్చిసంతకాలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ రోజులలో సంబంధిత అర్హులైన మహిళలు అందుబాటులో లేక వేరే ప్రాంతాల్లో ఉన్నచో వారి భర్త, సంబంధికులు వారి ఆధార్‌కార్డు, ఇతర గుర్తింపు కార్డులు సమర్పించి బతుకమ్మ చీరను పొందవచ్చునని ఆయన సూచించారు.. చీరలు పంపిణీ చేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగాపంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, నగర పాలక సంస్థ కమిషనర్ శశాంక, మెప్మా పిడిపవన్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉషారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజాగౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మృతి పట్ల సంతాపం

కరీంనగర్ క్రైం : కరీంనగర్ సిటి ఆర్మ్‌డ్ రిజర్వు విభాగానికి చెందిన కానిస్టేబుల్ దూలం చంద్రయ్య (45) శనివారం మృతి చెందడం పట్ల జిల్లా పోలీస్ అధికారుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సురేందర్, కార్యదర్శి తుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సిహెచ్ సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రవికాంత్, కార్యవర్గ సభ్యులు పండరిలు సంతాపం వ్యక్తం చేశారు. చంద్రయ్య భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



నివాళులర్పిస్తున్న పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఐ ఎం సురేందర్

వృద్ధురాలి ఆత్మహత్య

హుజూరాబాద్ రూరల్: మండలంలోని ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మొలుగూరి అయిలమ్మ (70) అనే వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు టౌన్ సీఐ వీవీ రమణామూర్తి తెలిపారు. అయిలమ్మకు కొడుకులు, కుమార్తెలు ఎవరూ లేరు. భర్త కూడా కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. అయిలమ్మ కూలీ పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేది. వయస్సు రీత్యా ఆరోగ్యం బాగా లేక, ఒంటరిగా ఉండడం వల్ల ఆమె బాగోగులు చూసే వారు ఎవరూ లేనందున జీవితంపై విరక్తి చెంది ఇంట్లో పురుగుల మందు తాగి పడిపోయింది. స్థానికులు అయిలమ్మ బంధువులకు తెలుపడంతో 108 ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మేనల్లుడు బండ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● మత విద్వేషాలు సృష్టించే వారిపై కఠిన చర్యలు.. ● కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం : వివిధ మతాల మధ్య విభేదాలు, విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీసు కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. ఫేసబుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాంధ్యమాల లో మత విశ్వాసాలకు భంగం కలిగించే విధంగా వచ్చే పోస్టులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లయితే సదరు వ్యక్తులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డలో పోలీస్ కమిషనర్ విబి కమలాసన్ రెడ్డి ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో వివిధ మతాల విశ్వాసాలకు భంగం కలుగకుండా, విద్వేషాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. గణేశ్, బక్రీద్ పండుగల సందర్భంగా ప్రతి ప్రాంతంలో రేయింబవళ్ళు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దేశం సర్వమతాలకు నిలయమని, కుల, మత, వర్గ విబేధాలను విడనాడి ప్రజలు ఐక్యంగా ఉండాలన్నారు. కరీంనగర్ స్మార్ట్‌సిటి ప్రకటన ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కోసం 1,500 కోట్ల రూపాయలను మంజూరు చేశాయని, పైన పేర్కొన్న నిధులతో జరిగే అభివృద్ధి పనుల ద్వారా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. మహమూద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ జె రామారావు, టూటౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్ గౌడ్, కార్పొరేటర్ కమణ, బుచ్చిరెడ్డి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ కమలాసన్‌రెడ్డి..పాల్గొన్న ముస్లిం మత పెద్దలు

ట్రాలీ ఆటో ఢీ..
వృద్ధురాలి మృతి

చిగురుమామిడి: మండలంలోని చిన్నములుకనూర్ గ్రామంలో శనివారం ఆదర్శ పాఠశాల సమీపంలో ఇదే గ్రామానికి చెందిన తలారి లచ్చవ్వ (65) అనే వృద్ధురాలు ఆటో ట్రాలీ ఢీకొని శనివారం మృతి చెందింది. టీఎస్ 02యూబీ3426 నెంబర్ గల ఆటో ట్రాలీడ్రైవర్ పైడిపల్లి సురేష్ వృద్ధురాలిని ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన వృద్ధురాలిని కరీంనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి కుమారుడు తలారి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి తెలిపారు.

డైట్‌లో కళా ఉత్సవ్-2017 పోటీలు

తిమ్మాపూర్: మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో విద్యార్థులకు కళా ఉత్సవ్ 2017 పేరిట పోటీలను నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ లలితాదేవి తెలిపారు. ఈ నెల 30, 31 తేదీలలో నూతన కరీంనగర్ జిల్లా పరిధిలోని 9, 10, 11, 12 తరగతులు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చు. ఈ పోటీకు ఎక్‌భారత్ - శ్రేష్ట భారత్ అనే ఇతివృత్తాన్ని ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. దీని పైననే పాటలు, నృత్య, థియేటర్ దృశ్య కళల పోటీలుంటాయన్నారు. పోటీలన్నీ కూడా బృందంగా ఉంటాయని పా టల పోటీలకు 8 మంది, నృత్యానికి 8 మంది, థియేటర్‌కి 10 మంది, దృశ్య కళలకు 4గురు మించకుండా ఉండాలన్నారు.

30వ తేదీన పాటల, దృశ్యకళల పోటీలు, 31వ తేదీన నృత్య, థియేటర్ డ్రామ పోటీలు నిర్వహిస్తా రని తెలిపారు. జిల్లాలో ప్రథమ స్థానం పొందిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతారన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భోజన, రవాణ, వసతి సౌకర్యాలుకల్పించబడునని ఎవరికి వారే ఈ వసతులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పోటీలు పాల్గొనే వారు ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల వరకు ఎల్ఎండీలోని డైట్‌లో హాజరు కావాలని ఆమె తెలిపారు.

ఎక్కడి కుప్పలు అక్కడే..

● రోడ్లపై ఎక్కడి కుప్పలు అక్కడే... ● పట్టించుకోని అధికారులు

కరీంనగర్ టౌన్: నగరంలోని ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న డివైడర్ల మధ్య, డక్ట్‌ల్లో మట్టి పోసి అందులో మొక్కలు నాటేందుకు దాదాపు నెలరోజుల క్రితం పోసిన మట్టికుప్పలు ఎక్కడికక్కడే వదిలి వేశారు. ఓవైపు రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మాణ పనులు, మరోవైపు డివైడర్లలో పోసేందుకు మట్టి కుప్పలతో రోడ్లు ఇరుకుగా మారి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అంతేకాకుండా చిరువర్షానికే రోడ్లన్ని బురదమయం అవుతుండటం, మట్టి కుప్పలు, డ్రైనేజీ నిర్మాణ సామగ్రి కుప్పలతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. మూడేళ్లుగా కరీంనగర్ సిటీ రెన్యూవేషన్‌లో భాగంగా ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించినప్పటికి పనులు వేగంగా సాగటం లేదు. చాలా చోట్ల మురుగునీటి కాలువల కోసం తవ్వి రోజుల తరబడి వదిలివేయడం, డివైడర్లు కోసం మట్టికుప్పలు ఎక్కడికక్కడనే వదిలిపెట్టడంతో ప్రజలు నగర రోడ్లపై నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రోడ్ల గుండా నిత్యం ఆర్ అండ్‌బీ, మున్సిపల్‌శాఖల అధికారులే కాకుండా జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు వెళ్తున్నా కనీసం పట్టిం చుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యేదెన్నడోగానీ ఇప్పుడు మాత్రం నరకం చూపిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇక ఆర్ అండ్ రహదారుల్లో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేసినప్పటికి కోర్టు చౌరస్తా నుంచి తెలంగాణ చౌక్ వరకు లైట్లు వెలుగడం లేదు. ఓవైపు చీకటి మరోవైపు ట్రాఫిక్ అదే సమయంలో మట్టికుప్పలు, రోడ్లపై పెద్దపెద్ద గుంతలు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

ఇప్పటికైనా కలెక్టర్ రోడ్ల పరిస్థితిపై దృష్టిసారించి పనులను వేగంగా పూర్తిచేయించాలని, వాహనాల రాకపోకలకు అంతరాయంగా ఉన్న మట్టి కుప్పలు, ఇతర నిర్మాణ సామగ్రిని వెంటనే తీయించాలని, ప్రమాదాలు జరుగకుండా చూడాలని, లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





ఆర్‌అండ్‌బి నుంచి తెలంగాణ చౌక్ వెళ్తున్న ప్రధాన రహదారి డివైడర్ల పక్కన మట్టి కుప్పలు

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో..

ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

● విధులకు వెళుతూ తుపాకీతో కాల్చుకున్న చంద్రయ్య.. ● డిప్రెషన్‌తోనే ఆత్మహత్య.. పోలీసు కమిషనర్





చంద్రయ్య, మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఐజీ రవివర్మ..ఇన్‌సెట్‌లో చంద్రయ్యగౌడ్(ఫైల్)..రోధిస్తున్న భార్య, కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిత్యం పోలీసుపహారాలో ఉంటుంది. చీమ చిటుక్కుమన్నా అప్రమత్తమయ్యే పోలీసులు ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం వినపడింది.. ఉలిక్కిపడిన పోలీసు అధికారులు, సిబ్బంది తేరుకునేలోపు పక్కనే రక్తపుమడుగులో ఏఆర్ కానిస్టేబుల్ చంద్రయ్య పడిఉన్నాడు. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్మ్‌డ్ రిజర్వు ఫోర్స్ (ఏఆర్) విభాగానికి చెందిన కానిస్టేబుల్ దూలం చంద్రయ్యగౌడ్ (44) తుపాకితో కా ల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

కరీంనగర్ జైలులోని ఖైదీలను ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు ఎస్కార్ట్ విధులకు హాజరయ్యేందుకు ఆయుధాగారం(బెల్‌ఆఫ్‌ఆర్మ్స్) నుంచి తుపాకిని తీసుకున్న వెంటనే ఆయుధాగారం వెనుకవైపున ఉన్న తన బైక్ వద్దకు వెళ్లిన చంద్రయ్య నోటిలో తు పాకి పెట్టుకుని కాల్చుకున్నాడు. దవడ భాగం నుంచి వెళ్లిన తూటా తల వెనుకభాగంలో నుంచి బయటకు వచ్చింది. తుపాకీలో 20 రౌండ్లు తూటాలు ఉండగా ఒక రౌండ్ మాత్రమే ఫైర్ అయింది. అప్ప డే తుపాకి తీసుకున్న చంద్రయ్యకు తుపాకి శుభ్రం చేయాల్సిన అవసరంలేదు. తుపాకిని 'కాక్ చేయకుండా తూటాలు బయటకు రావు. ఇటువంటి సందర్భంలో మిస్‌ఫైర్ అయ్యే అవకాశం లేదని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. చంద్రయ్య తుపాకితో కాల్చుకున్న సమయంలో ఒక కానిస్టేబుల్, మరొక హోంగార్డులు ప్రత్యక్షంగా చూశారు. వారు అక్కడికి వేళ్లే సరికే చంద్రయ్య రక్తపుమడుగులో ప్రాణాలు విడిచాడు. మృతదేహానికి మీటర్ దూరంలో ఖాళీ తూటా పడింది. తుపాకి పేలిన శబ్ధంతో హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న పోలీసులందరకు ఒక్కసారిగా సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారుల సూచనలతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చంద్రయ్య ఆత్మహత్యకు స్పష్టమైన కారణాలు తెలియరావటంలేదు. చంద్రయ్యకు ఆర్థిక ఇబ్బందులు ఏమీలేవని తెలిసింది. విధులకు హాజరయ్యేందుకు రాంనగర్‌లోని ఇంటి నుంచి వెళ్లిన చంద్రయ్య ప్రమాదవశాత్తు ఎస్ఎల్ఆర్ మిస్‌ఫైర్‌తో మృతి చెందాడని అతడి భార్య కృష్ణ వేణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నది. సంఘటనా స్థలాన్ని కరీంనగర్ డీఐజీ సి రవివర్మ, పోలీసు కమిషనర్ విబి కబలాసన్‌రెడ్డి పరిశీలించారు. చంద్రయ్య మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చంద్రయ్య కొంత కాలంగా డిప్రెషన్‌కులోనయ్యాడని, చికిత్సకూడా తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు కమిషనర్ తెలిపారు. ఆరేళ్లుగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పనిచేసి ఆగస్టు 1వ తేదీన తిరిగి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని ఏఆర్ విభాగంలో రిపోర్ట్ చేశాడని తెలిపారు. విజిలెన్స్ విభాగంలో పనిచేసిన సమయంలో ఇసుకదందాలో తలదూర్చినట్లు స్థానికుల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందగా దీనిపై శాఖాపరంగా విచారణ జరగుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై విజిలెన్స్ ఏఎస్పీ వెంకటరెడ్డిని అడగగా అటువంటిదేమి లేదని తెలిపారు. చంద్రయ్యకు భార్య కొడుకు రాహుల్, కూతురు రవినలుండగా కొడుకు, కూతుళ్లు ఇద్దరు ఇంజనీరింగ్ చదువుతున్నారు. చంద్రయ్యది కరీంనగర్ మండలం బావుపేట స్వగ్రామం కాగా కరీంనగర్‌లోని రాంనగర్‌లోనే ఇళ్లు నిర్మించుకుని ఇక్కడే నివాసం ఉంటున్నాడు. ఏఆర్ విభాగంలో 1995లో పోలీసు శాఖలో చేరగా అప్పటి నుంచి ఎక్కువ కాలం పాటు డిఐజి, ఎస్పీ, డిఎస్పీలకు గన్‌మన్‌గా విధులు నిర్వహించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు తెలిపారు.

● నిమిషాల వ్యవధిలోనే విగతజీవిగా..

విధి నిర్వహణ కోసం అప్పుడే ఇంటి నుంచి బయలుదేరిన చంద్రయ్య అంతలోనే మరణించాడనే విషయాన్ని అతని భార్య, కొడుకు, కూతుర్లతో పాటు తల్లి మల్లమ్మ తట్టుకోలేక పోతున్నారు. ఇంటి వద్ద టిఫిన్ పూర్తి చేసి విధులకు వెళుతున్నట్లు చెప్పిన చంద్రయ్య బయలుదేరిన కొద్ది నిమిషాలకే ప్రాణాలు కోల్పోయాడనే వార్త అందటంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. కానిస్టేబుల్ చంద్రయ్య ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పోలీసు కమిషనర్ సిరిసిల్ల వెళ్తూ మార్గమధ్యం నుంచి కరీంనగర్‌కు బయలుదేరి వచ్చారు.

● 26 రోజుల్లో 6 రోజులు సెలవు....

ఆరేళ్లుగా విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహించిన చంద్రయ్య ఆగస్టు 1వ తేదీ నుంచి ఆర్మ్‌డ్ రిజర్వుఫోర్స్‌కు తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి పోలీసుహెడ్‌క్వార్టర్స్‌లోనే విధులు నిర్వహిస్తున్నాడు. గడిచిన 26 రోజుల్లో 6 రోజులు సెలవుపై వెళ్లగా 19 రోజులు మాత్రమే విధులు నిర్వహించాడు. ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు బలమైన కారణాలు ఏమై ఉంటాయనేది తెలియటంలేదు. ఈ మధ్య కాలంలో కొంత మూడీగా ఉంటున్నాడని చంద్రయ్య స్నేహితులు చెబుతున్నారు.

● ఆధారాలు సేకరించిన క్లూస్‌టీం...

చంద్రయ్య మృతదేహం వద్ద క్లూస్‌టీం ఆధారాలను సేకరించింది. చంద్రయ్య వేలిల ముద్రలతో పాటు, ఎస్ఎల్ఆర్ తుపాకిపైన ఉన్న వేలి ముద్రలు, తూటా పేలిన సమయంలో వెలువడిన గన్ పౌడర్ ఆనవాళ్లను సేకరించి బద్రపరిచారు. ఎస్ఎల్ఆర్(సెల్ఫ్ లోడింగ్ రైఫిల్)ను సీజ్ చేశారు. సెల్‌ఫోన్ లాక్ చేసి ఉండటంతో చివరి కాల్ ఎవరికి వెళ్లిందనేది తెలియలేదు. సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేశారు. ఘటనాస్థలంలో సేకరించిన ఆధారాలతో పాటు తుపాకిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించనున్నారు. అనంతరం చంద్రయ్య మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చూరీకి తరలించారు.

● బావుపేటలో అంత్యక్రియలు...

చంద్రయ్య స్వగ్రామం బావుపేటలో శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు గ్రామస్థులు, స్నేహితులు, పోలీసులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కరీంనగర్ ఏఆర్ ఆర్ఐ గంగాధర్, ఆర్ఎస్ఐలు చంద్రయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు.

డీసీపీ వాఖ్యలపై ముగిసిన విచారణ

కరీంనగర్ లీగల్: హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై హైకోర్టు ఆదేశాలతో విచారణ చేపట్టిన జిల్లా జడ్జి పార్థసారధి శనివారం విచారణపూర్తి చేశారు. పెద్దపల్లి డీసీపీ విజయేందర్‌రెడ్డి హైకోర్టు పట్ల అనుచిత వాఖ్యలు చేసినట్లు న్యా యవాది నాగమని, కిషన్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు దీనిపై విచారణ జరిపి రెండు నెలల్లో రిపోర్టు పంపించాలని జడ్జికి ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో ప్రతివాది డీసీపీతో పాటు పిటిషనర్లు నాగమణి, కిషన్‌రావు, తదితరులకు గత నెల 29న హాజరు కావాలని నోటీసులు జారీచేశారు. వారు హజరుకాగా మొదటి విడత ఆ రోజు ప్రారంభించారు. నాలుగు విడతలుగా విచారణ చేపట్టిన జడ్జి పిటిషనర్ల తరుపున 5గురిని విచారించగా ప్రతివాది డీసీపీ తరపున అయిన సహ 4గురి విచారణ శనివారం పూర్తి చేశారు. డీసీపీతో పాటు మిగతా ముగ్గురి, వాంగ్మూలం స్వీకరించిన జడ్జి వారిని క్రాస్ ఎగ్జామినేషన్ పిటిషనర్లు చేయాల్సి ఉండగా పిటిషనర్ నాగమణి హజరుకాలేక పోతున్నట్లు పిటిషన్ దాఖలు చేయించినా జడ్జి విచారణ నేటితో పూర్తి చేశారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య



రమేష్ మృతదేహం

కోల్‌సిటీ: గోదావరిఖని గాంధీ నగర్‌లో గురువారం రమేష్ అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రమేష్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా గాయాలు నయం కాకపోవడంతో మనస్థాపానికి గురైన రమేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్రమాత్రలు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే రమేష్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొడుకు మృతిని జీర్ణించుకోలేక..

యైటింక్లయిన్‌కాలనీ: కన్న కొడుకు మృతిని జీర్ణించుకోలేక ఓవృద్ధురాలు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి కాలనీలో చోటుచేసుకున్నది. వెంకట్రావ్‌పల్లె కేకేనగర్‌లో నివసించే పూసాల రాజమ్మ(65) శుక్రవారం రాత్రి ఇంటివెనక పందిరికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. రాజమ్మ ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు తిరుపతి హైద్రాబాద్‌లో జులై 7న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేని రాజమ్మ శుక్రవారం ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలి పెద్ద కొడుకు సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

ఉద్యోగం రావడం లేదని..

అంతర్గాం: అయోధ్యనగర్‌కు చెందిన ముల్కాళ్ల సంతోష్(25) రామగుండం పట్టణ బీ కాలనీ ఎన్‌టీపీసీ పంప్‌హౌస్‌లో పడి ఆత్మహత్య చేసుకున్నాడ శనివారం రామగుండం ఎస్ఐ రవీందర తెలిపారు. బీటెక్ పూర్తి చేసిన సంతోష్ ఉద్యోగం రావడం లేదని శుక్రవారం ఇంటి నుంచి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడని, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

ప్రబలుతున్న విషజ్వరాలు

ఇద్దరు మృతి...



ఏఎన్ఎంను అడిగి తెలుసుకుంటున్న విజయరమణరావు

సుల్తానాబాద్: మండలంలోని నారాయణపూర్ అనుబంధ గ్రామమైన కొత్తపేటలో విషజ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. గత పదిహేను రోజులుగా గ్రామంలో జ్వరాల బాధితులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. వీరికి స్థానికంగా ఎ లాంటి వైద్యసదుపాయం అం దడం లేదు. దళిత వాడలో జ్వరాల ఉధృతి ఎక్కువగా ఉంది. గత నాలుగు రోజుల క్రి తం కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి అనే ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందారని గ్రామస్తులు తెలిపారు. అలాగే మృతిచెందిన జంగం భూమక్క కూడా కరీంనగర్ ఆసుపత్రిలో బాధపడుతూ చికిత్స పొందుతుంది. గ్రామంలో కల్లెపల్లి లక్ష్మయ్య, కల్లెపల్లి రాజయ్యతోపాటు పది మంది జ్వరంతో బాధపడుతున్నారు. మరొకరు కూడా తీవ్ర అస్వస్థతకు గురై కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు. గురువారం విషజ్వరాల ఉదంతం వెలుగు చూడగా శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు కొత్తపేటకు చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ నేపథ్యంలో శనివారం రోజే పలువురు ఏఎన్ఎంలు, డాక్టర్లు కొత్తపేటకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్సలు అందిస్తున్నారు.

మృతులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు

పదిరోజులుగా కాలనీకి చెందిన ప్రజలు విషజ్వరాలతో అస్వస్థతకు లోనై బాదపడుతున్న ఇద్దరు మహిళలు విషజ్వరాలతో మృతిచెందినా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణరావు విమర్శించారు. కొత్తపేటలో దళిత, బీసీ కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. జ్వరాల మూలంగా మృతిచెందిన కల్లెపల్లి రాజమ్మ, జంగం లక్ష్మి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. జ్వరాలతో బాధపడుతూ ఇద్దరు మహిళలు మృతిచెందారని వీరికి ప్రభుత్వం 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు, కిషోర్‌కుమార్, పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌నంటూ టోకరా..

ఎటీఎం నుంచి రూ. 18వేల డ్రా

మల్యాల : ' హలో నేను బ్యాంక్ మేనేజర్‌ను.. మీ ఏటీఎం కార్డు గడువు ముగుస్తుంది. కార్డు వివరాలు చెబితే పునరుద్దరిస్తాం'..అంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఫోన్ చేసి ఎంచక్కా రూ. 18వేలు డ్రా చేసుకున్నాడు. మల్యాల మండలం నూకపెల్లి వీఆర్‌వోగా పనిచేస్తున్న మొగిలయ్యకు శుక్రవారం ఓ వ్యక్తి తాను బ్యాంక్ మేనేజర్‌నంటూ ఫోన్ చేశాడు. ఏటీఎం కార్డు గడువు ముగుస్తుందని కార్డు వివరాలు చెబితే పునరుద్దరిస్తామని చెప్పాడు. దీంతో మొగిలయ్య ఏటీఎం కార్డుకు ఇరువైపులా ఉన్న నెంబర్లు చెప్పాడు. చెప్పిన కాసేపటికి ఓటీపీ వచ్చింది. పాస్‌వర్డ్ చెబుతామని వీఆర్‌వో ఫోన్ చేస్తే రిసీవ్ చేసుకోకుండా, తిరిగి తన ఫోన్ ద్వారా ఓటీపీ నెంబర్ తీసుకున్నాడు. అంతలోనే రూ. 18వేలు బ్యాంక్ ఖాతా నుంచి మూడుసార్లు విత్‌డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో మొగిలయ్య నిర్ఘాంతపోయాడు. వెంటనే విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాడు. తనకు వచ్చిన ఫోన్‌కు మళ్లీ ట్రై చేయగా అది పనిచేయకపోవడంతో మోసపోయానని గుర్తించాడు.

పోలీసులమంటూ మోసం

మత్తుమందు చల్లి బంగారుగొలుసు అపహరణ

జగిత్యాల టౌన్ : నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలు వద్దకు ఓ గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తాము పోలీసులమంటూ మాటలు కలిపారు. దొంగలు బాగా ఉన్నారని, మెడలో ఉన్న బంగారుగొలుసు తీసి దాచిపెట్టుకో అంటూ చెప్పారు. ఇంతలోనే ఒక్కసారిగా వృద్ధురాలిపై మత్తు లాంటి పదార్థాలను చల్లి 4తులాల బంగారుగొలుసును అపహరించారు. మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి పీసు నర్సవ్వ తన కూతురు స్వగ్రామమైన జగిత్యాల మండలంలోని మోతె గ్రామానికి వచ్చేందుకు జగిత్యాలకు చేరుకుంది. జగిత్యాల బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు ఆటోలో దిగి తన కూతురు సత్తవ్వ కోసం జంబిగద్దె వైపు వెళ్లింది. వృద్ధురాలిని అనుసరించిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలోంచి 4తులాల బంగారుగొలుసును అపహరించుకుపోయారు. మత్తులో నుంచి తేరుకున్న వృద్ధురాలు చోరి జరిగిన విషయం గమనించి లబోదిబోమంది. దీంతో బాధితురాలు పట్టణ పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని వెల్లడించింది. టౌన్ సీఐ ప్రకాశ్ సీసీ కెమెరాల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంక్షోభంలో గ్రానైట్ పరిశ్రమ

● తగ్గిన రూ.100 కోట్ల వ్యాపారం

(ఆంధ్రజ్యోతిప్రతినిధి, కరీంనగర్)
ఒక వైపు ఇండోచైనా సరిహద్దులో కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు, మరోవైపు నవంబర్‌లో చైనాలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు, ఇంకోవైపు జీఎస్టీ పోటుతో జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పటికే నెలకు వంద కోట్ల మేరకు ఎగుమతులు తగ్గడంతో 40 క్వారీలు మూతపడిపోయాయి. మరికొన్ని క్వారీలు త్వరలో మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. గ్రానైట్ క్వారీలే కాకుండా వీటి ఆధారంగా నడిచే పాలీషింగ్ ఫ్యాక్టరీలు కూడా సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. పాలీష్ చేసిన గ్రానైట్ టైల్స్‌పై 28 శాతం జీఎస్టీ విధించడంతో ఆ పరిశ్రమ మూతదిశగా అడుగులు వేస్తున్నది. గ్రానైట్ వ్యాపారం సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి.

● 40 క్వారీల మూత..

40 క్వారీలు మూత పడడంతో ఇప్పటికే 3,500 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. పరోక్షంగా మరో 6వేల మందికిపైగా ఉపాధికి దూరమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 350 గ్రానైట్ క్వారీలుండగా ప్రధానంగా 140 క్వారీలు బాగా పనిచేస్తూ చైనాకు ఎగుమతి చేసే వారు. ప్రతి నెలా సుమారు 70వేల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయిని ఎగుమతి చేసి 140 కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించే వారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూరేది. ప్రస్తుతం 40 క్వారీలు మూతపడగా మరో 30 క్వారీలు అదేబాటలో ఉండడంతో సుమారు 100 కోట్ల వ్యాపారం తగ్గిపోయింది. 20 నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల రాయి మాత్రమే ఇప్పుడు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్నది.

● బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో..

ఎగుమతులు తగ్గిపోవడానికి ప్రధాన కారణం నవంబర్‌లో చైనాలోని షామెన్ నగరంలో జరుగనున్న బ్రిక్స్ సదస్సు. బ్రిటిష్, రష్యా, ఇండియా, చైనా, కొరియా, సౌత్‌ఆఫ్రికా దేశాలు సభ్యులుగా ఉన్న బ్రిక్స్ ఉమ్మడి ఆర్థిక ఎజెండాపై నవంబర్‌లో సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ సదస్సు కోసం చైనా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించింది. వివిధ దేశాల నేతలు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యావరణ సమస్య ఎదురుకాకుండా చూసేందుకు చైనాలో ఉన్న సుమారు 30వేల గ్రానైట్ ఫ్యాక్టరీలపై ఆంక్షలు విధించారని సమాచారం. రాత్రి పూట కొన్ని గంటలు మాత్రమే యూనిట్లు పనిచేస్తుండడంతో గ్రానైట్ దిమ్మెల వినియోగం తగ్గి చైనా నుంచి కొనుగోలుదారులు జిల్లాకు రావడం లేదు. దీంతో ఇక్కడ ఎగుమతులు తగ్గాయి. మరోవైపు ఇండో చైనా సరిహద్దులో యుద్ధ మేఘాలు కమ్ముకుంటుండడం కూడా గ్రానైట్ పరిశ్రమపై ప్రభావం చూపిస్తున్నది. ఎప్పుడు యుద్ధం ప్రకటన వచ్చి ఇరుదేశాల మధ్య సంబంధాలు చిక్కుల్లో పడుతాయోనని కొనుగోలుదారులు రాకపోవడం, వచ్చినా ఎగుమతులు చేసేందుకు ఆయా సంస్థలు వెనుకంజ వేస్తుండడం కూడా వ్యాపారం తగ్గిపోవడానికి కారణమవుతున్నది. గ్రానైట్ పరిశ్రమపై ఉన్న జీఎస్‌టీని 14.5శాతం నుంచి 17శాతానికి పెంచడం కూడా కొంత మేరకు వ్యాపారం తగ్గిందని భావిస్తున్నారు.


గ్రానైట్ క్వారీ

● మూసివేత దిశగా పాలీషింగ్ యూనిట్లు..

గ్రానైట్ పరిశ్రమ ఆధారంగా జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ యూనిట్లు పెద్ద సంఖ్యలో నెల కొల్పారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 160 పాలీషింగ్ ఫ్యాక్టరీలు ప్రతి నెలా 45 నుంచి 50 కోట్ల రూపాయల వ్యాపారం చేసేవి. గ్రానైట్ క్వారీల నుంచి కొనుగోలు చేసిన దిమ్మెలను ఇక్కడే కటింగ్, పాలీషింగ్ చేసి తెలంగాణలో విక్రయించడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేసేవి. ఒక్కో ఫ్యాక్టరీ నెలకు 5వేల చదరపు ఫీట్ల చొప్పున టైల్స్ ఉత్పత్తి చేసేవి. 80 లక్షల క్యూబిక్ ఫీట్ల టైల్స్ ఇక్కడి నుంచి ఎగుమతి అయ్యేవి. ఇతర రాష్ట్రాలకు పంపే గ్రానైట్ టైల్స్‌పై 2శాతం పన్ను, స్థానికంగా అమ్మే టైల్స్‌పై 14.5శాతం పన్ను వసూలు చేసేవారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత అన్నిటిని కలిపి 28 శాతం పన్ను విధించడం ప్రారంభించారు. దీంతో జిల్లాలో గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీల పరిస్థితి కూడా సంక్షోభంలోకి నెట్టివేసినట్లయింది. పలు ఆందోళనలు చేసి ఢిల్లీకి వెళ్లి మంత్రులను కలిసినా జీఎస్టీ తగ్గించకపోవడంతో పాలీషింగ్ ఫ్యాక్టరీల యజమానులు తమ ఆందోళనలను ఉధృతం చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా గ్రానైట్ పాలీషింగ్ పరిశ్రమలను మూసివేసి బంద్ పాటించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో జీఎస్టీపై సమావేశం జరుగనున్నందున ఆ రోజు వరకు అక్కడకు చేరుకునేలా పాదయాత్ర నిర్వహించాలని కూడా పాలీషింగ్ యూనిట్ల యజమానులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో అటు గ్రానైట్ క్వారీలు, ఇటు గ్రానైట్ పాలీషింగ్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో పడిపోవడంతో ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 30వేల మంది ఉపాధికోల్పోయే పరిస్థితులు నెలకొని ఆందోళనకు గురవుతున్నారు.

ఏఈఈ మృతిపై విచారణ


శ్రీకాంత్ మృతిపై విచారిస్తున్న పంచాయతీరాజ్ ఈఎన్‌సీ

మంచిర్యాల రూరల్: పంచాయతీ రాజ్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ దేవి శ్రీకాంత్ మృతికి గల కారణాలపై శనివారం పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) సత్యనారాయణరెడ్డి మంచిర్యాల జిల్లా కేంద్రంలో అధికారులతో సమావేశమై విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాంత్ మృతి దురదృష్టకరమన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత మంత్రితో మాట్లాడి బాధిత కుటుంబీకుల్లో ఒకరికి ఉద్యోగం వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మృతుడు శ్రీకాంత్ సూసైడ్ నోట్‌లో ఈఈపై ఆరోపణ చేశాడని, చట్టపరంగా విచారణ జరుగుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపెల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబీకులను పరామర్శించినట్లు తెలిపారు. శ్రీకాంత్ మృతిపై శాఖ పరంగా పూర్తి విచారణ జరిపిస్తామని ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. విచారణ ఆదిలాబాద్ ఎస్ఈ రమేష్ ఆధ్వర్యంలో జరుగుతుందని నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారని తెలిపారు. ఆ విభాగంలోని డీఈ, ఏఈలతో వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య

కలెక్టరేట్: పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామానికి చెందిన దళితుల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల న ష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు లంక శంకర్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. బొంపల్లి ఘటన, నేరెళ్ల ఘటన, మంథని మధుకర్ హత్య లాంటివి అనేకం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో ఎస్పీని, ఉన్నత అధికారులను సస్పెండ్ చేయవపోవడంపై మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. దళితులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన ఉన్నతాధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం అంజయ్య, మీస అర్జున్‌రావు, క్యాతం వెంకటరమణ, నాయకులు పిన్నింటిరాజు, కుమ్మరి తిరుపతి, శంకర్, రాజు, కొండల్, పల్లె సదానందం, క్రాంతి, కరుణాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య

'శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారు'..

వెల్గటూర్: దళితులపై గతంలో జరిగిన దాడులకు కారణమైన వారికి శిక్షలు పడకపోవడంతో రెచ్చిపోతున్నారని మాజీ జడ్పీ చైర్మెన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దుయ్యబట్టారు. నేరెళ్ల, మంథనితో పాటు బోనగిరి, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాల్లో దళితులపై దాడి చేసిన వారికి ఇప్పటికీ శిక్ష పడలేదని గుర్తుచేశారు. దళిత నియోజకవర్గం ధర్మపురికి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎంపీ ప్రస్తుత రాష్ట్ర సలహాదారు వివేక్ ఉన్నత స్థానాల్లో ఉన్నా, యువ ఇంజనీర్ మృతికి కారణమైన ఈఈ రమువీరారెడ్డిపై చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు. సోమవారంలోపు చర్యలు చేపట్టకపోతే మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య మాట్లాడుతూ జాతీయ ఎస్సీఎస్టీ కమిటీ మెంబర్ రాములుకు ఫిర్యాదు చేసి శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకొని, ఈఈపై చర్యలు చేపట్టాలని కోరనున్నట్టు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బూతం సారంగపాణి మాట్లాడుతూ ఈఈని సస్పెండ్ చేయాలని, శ్రీకాంత్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈఈ రమువీరా రెడ్డిని ఇప్పటి వరకు శిక్షించకపోవడం ప్రభుత్వ అసమర్థత అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్ రెడ్డి విమర్శించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	- కొంపల్లి 1.50,7.40PM	- కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	- మియాపూర్ 2.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారాహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	**ఆదిలాబాద్**
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	మహేశ్వరి - ఆదిలాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	శ్రీనివాస - మంచిర్యాల
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	నారాయణ ఎ/సి - నిర్మల్
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	**మెదక్**
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	సీతారామ ఎ/సి- సిద్దిపేట
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	మోహన్ -జహీరాబాద్
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	**రంగారెడ్డి**
		తిరుమల - సూర్యాపేట్	లక్ష్మి ఎ/సి - తాండూర్
		వసుంధర - భువనగిరి	భవాని ఎ/సి - పరిగి



వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

INDRA రామకృష్ణ ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

PRASADS 10.00,3.15,5.45,11.00	TIVOLI సికింద్రాబాద్ - 11.00,7.40,10.30
PVR ఎ/సి - 10.40,1.35,7.15,10.10	కొంపల్లి - 1.40,10.30
PVR ఎ/సి - 10.25,4.25,11.05	దిల్‌సుఖ్‌నగర్ - 1.30,7.45,10.20
PVR ఎ/సి - 10.10,1.05,7.25,10.20	ASIAN ఉప్పల్ - 1.50,7.40PM
PVR - 10.45,1.00,5.00,7.55,10.50	మూసాపేట్ - 5.45PM
INOX 10.00,12.50,7.35,10.30	ASIAN అత్తాపూర్ - 10.30,7.45PM
INOX 10.00,3.207.45,10.30	ASIAN ఎ/సి -కాప్రా - 10.45PM
AMEERPET ఎ/సి - 2.00,7.30,10.20	మియాపూర్ - 11.15,9.30PM
SHAMEERPET ఎ/సి - 11.00,5.10,7.50	MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.30PM
Cinépolis ఎ/సి - 10.45,2.10,7.45,10.45	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis ఎ/సి - 11.00,1.45,7.35,10.20	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis ఎ/సి - 11.00,1.45,7.35,10.20	INDRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
శ్రీసాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్సోమ్నియా ఎ/సి - ఖైరతాబాద్ 12.00,7.00,10.00
యాకుత్ మహల్ ఎ/సి - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30

ఎస్2 సినిమాస్ - వరంగల్	మీరజ్ సినిమాస్ - గుల్బర్గ	అమర్ ఎ/సి - భల్కి
శ్రీగణేష్ - ఆదిలాబాద్	ముక్తా ఎ2 - గుల్బర్గ	అమర్ ఎ/సి - గంగావతి
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	మినీ దీపక్ సినిమా - భీదర్	వెంకటేశ్వర - భసవకళ్యాణి
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ	ఎస్ఎస్‌టి - రాయచూర్	సప్న ఎ/సి - యాదగిరి




పద్మావతి ఎ/సి కాంప్లెక్స్ కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS ప్రసాద్స్ ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45PM
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.45PM
Cinépolis సినీపోలీస్ CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 8.10PM
Cinépolis సినీపోలీస్ మంత్రామాల్ - అత్తాపూర్ 7.55PM
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 4.35PM
INOX ఐనాక్స్ ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 7.35PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 4.30PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 2.00PM
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 2.30PM
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 1.40PM
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 1.40PM
మీరాజ్ సినీమాస్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 4.50PM
TIVOLI టివోలి సినీమాస్ ఎ/సి - సికింద్రాబాద్ 5.00PM

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్	ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గ
శెట్టి మల్టీప్లెక్స్ 70 ఎ/సి - గుల్బర్గ	మినీ ఫిరోజ్
మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గ	70 ఎంఎం ఎ/సి - బీదర్

RAGHUVARAN IS BACK
నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్సోమియ - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00


మూసాపేట్ 11.00,2.30,9.30	ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	ప్రతీమ ఎ/సి - కరీంనగర్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి - ఖాజిపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామయంపేట్	GLOBAL CINEMAS

రికార్డుల జ్యోతి

- ప్రతిభ ఉన్న వారి కోసమే ఈ ప్రయత్నం
- ప్రతిభకు గుర్తింపునిచ్చేది రికార్డు
- అవార్డులు, రివార్డులే కళాకారులకు అన్నీ...
- కూచిపూడిలో డాక్టరేట్ అందుకోవడం సంతోషం
- ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగా జ్యోతి





ఇంటర్వ్యూ

గోదావరిఖని: నేను కళాకారిణిగా ప్రదర్శనలిచ్చాను.. కూచిపూడి నాట్యంలో పలు ప్రదర్శనలిచ్చి అవార్డులు అందుకున్నా... రికార్డు పొందాను... అలా రికార్డు నేనొక్కదానినే కాదు... నా లాంటి వారు ఎంతోమంది ప్రతిభ కలిగిన వారున్నారు... వారందరికీ ఈ అవార్డులో చోటు దక్కాలనే నా తపన. కళాకారిణిగా కళాకారులకు తృప్తినిచ్చేది అవార్డులు, రికార్డులే. ప్రతిభ కలిగిన కళాకారులను ప్రోత్సహించాలని ముందుకెళుతున్నా. రెండేళ్ల క్రితం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థలో కో ఆర్డినేటర్‌గా మొదలైన నా ప్రయాణం ఇప్పటి వరకు 12అంశాలలో రికార్డు నమోదు చేశాం. ఇంకా రికార్డు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం అంటూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగ జ్యోతితో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రశ్న: ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో ఆర్డినేటర్‌గా మీ ప్రయాణం ఎప్పుడు మొదలైంది. ఎలా అవకాశం వచ్చింది?

జ: రెండేళ్ల క్రితం నుంచి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్నాను. కరీంనగర్‌లో 600 సభ్యులతో ఒక వండర్ బుక్ రికార్డుకు కరీంనగర్ ఆర్గనైజర్ వారు నర్తకిగా ఎంపిక చేశారు. ఆ సమయంలో నేను పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో కూచిపూడిలో పీజీ కోర్సు చేరాను. నేను ఆర్గనైజర్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో నేను ఒక్కదానిని కావడం, అర్హతలు ఉండడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కో ఆర్డినేటర్‌గా అవకాశం వచ్చింది.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఎక్కడిది?

జ: లండన్‌కు చెందిన సంస్థ ఇది. ఈ సంస్థను డాక్టర్ నీలం కపూర్ స్థాపించారు. మన దేశంలో ఈ సంస్థ చీఫ్‌గా బింగి నరేందర్‌గౌడ్ వ్యవహరిస్తున్నారు.

ప్రశ్న: ఈ సంస్థకు ఏమైనా ఏజెన్సీ, బ్రాంచ్‌లు ఉన్నాయా? మీరు ఏ ఏజెన్సీ ద్వారా పని చేస్తున్నారు?

జ: సంస్థ ఒక్కటే. లండన్‌లోనే ఉంది. 170దేశాల్లో ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఉంది. మన దేశంలో మాత్రం సంస్థ చీఫ్ ఒక్కరే ఉంటారు. ఇక జిల్లాలకు కో ఆర్డినేటర్లు ఉంటారు.

ప్రశ్న: ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థలో ఎందుకు చేయాలనిపించింది?

జ: రవీంద్రభారతిలో గిన్నిస్ బుక్ రికార్డులో శిష్యురాలిగా, గురువుగా నాలుగుసార్లు అవకాశం పొందాను. నేను ఒక్కదానినే తీసుకోవడం కాదు ఈ ప్రాంతంలో ఎంతో కళాకారులు ఉన్నారు. వారికి కూడా ప్రోత్సాహం కావాలని, వారు కూడా రికార్డులు పొందాలని ఆలోచనతో ఈ సంస్థలో అవకాశం రాగానే అందుకున్నాను.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని కార్యక్రమాలను రికార్డు చేశారు?

జ: ఇప్పటి వరకు12 కార్యక్రమాలను రికార్డు చేశాను. మొదటి రికార్డును గోదావరిఖనికి చెందిన రాకెట్స్ డ్యాన్స్ ఇన్టిట్యూట్ నిర్వాహకుడు గౌరేష్ ట్యూబ్‌లైట్లు తినడంతోపాటు నాన్‌స్టాప్ భరతనాట్యం, వరంగల్‌లో ఆయుర్వేద వైద్యుడు మూడు లక్షల మందికి ఉచిత వైద్యం అందించడం, 3.7 కిలోమీటర్ల పొడవు గల జాతీయ జెండా ప్రదర్శన ఇలా ఎన్నో వండర్ రికార్డులో చోటు పొందాయి.

ప్రశ్న: రికార్డు చేయాలంటే ప్రాథమికంగా మీకు ఇవ్వాల్సిన సమాచారం ఏమిటి? ఎవరికి ఇవ్వాలి?

జ: రికార్డు చేయడానికి ఎవరైనా చేయవచ్చు. అందుకు వాళ్లు చేయాలనుకుంటున్న అంశంపై వచ్చి కలిసి సమాచారం ఇవ్వాలి. అంతకు ముందే ఎవరైనా చేసి ఉంటే విషయం చెబుతాం. దానికంటే అదనంగా బ్రేక్ చేస్తే రికార్డు చేస్తాం. ఒక నెల ముందు దరఖాస్తు చేసుకోవాలి.

ప్రశ్న: రికార్డుతో ప్రయోజనం ఏమిటి?

జ: కళాకారులకు అవార్డు, రివార్డులే గుర్తింపు. ఏ ప్రయోజనం కోసం కళ తాపత్రయపడదు. దాగిన్న కళలు, ప్రతిభను వెలికితీయడమే రికార్డు పని. దాంతో సమాజంలో గుర్తింపు. అంతే.!

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా మీ పరిధి?

జ: పరిధి ఏమి లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఎక్కడ రికార్డు అంశాలు ఉంటే సంస్థ వెళ్లమన్న ప్రాంతానికి వెళ్లి రికార్డు చేస్తాం.

ప్రశ్న: కో ఆర్డినేటర్‌గా కాకుండా ఇంకా ఏమైనా?

జ: దశాబ్దన్నరకుపైగా నాట్య కళాకారిణిగా ప్రదర్శనలు ఇవ్వడంతోపాటు కూచిపూడిలో ఎంతో మందికి శిక్షణ ఇస్తున్నాను. కూచిపూడిలో అమెరికా కాలిఫోరియా యూనివర్సిటీ అనుబంధ సంస్థ యునైటెడ్ టియో లాజికల్ యూనివర్సిటీ నుంచి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో కూచిపూడి ప్రత్యేకతలతో డాక్టరేట్ అందుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి మహిళా డాక్టరేట్ పొందడం సంతోషం. ఇక వండర్ బుక్ ఆఫ్ రికార్డుతో పాటు ఇటీవలనే జూనియర్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్‌గా కూడా అవకాశం వచ్చింది.

ప్రశ్న: మీ కుటుంబ నేపథ్యం?

జ: మాది రామగుండం. నాకు ఇద్దరు అక్కలు, ఒక అన్న. నాన్న చిన్నతనంలో చనిపోయారు. అలా ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాం. భర్త మార్కెటింగ్ చేస్తారు. నాకు ఒక బాబు. కూచిపూడి, భరతనాట్యంలో శిక్షణ ఇస్తున్నాను.





బీమా పాలసీ తీసుకుంటున్నారా..!

- చిన్న చిన్న తప్పులతో క్లెయిమ్‌ల తిరస్కరణ
- జాగ్రత్తలు తీసుకుంటే మేలంటున్న నిపుణులు

మీ కోసం

జగిత్యాల అర్బన్: భవిష్యత్‌లో కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు బీమా పాలసీలు తీసుకుంటుంటారు. క్లెయిమ్‌ల సందర్భంలో కొన్ని తిరస్కరణకు గురవుతుంటాయి. బీమా కంపెనీలు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను తిరస్కరించేందుకు చట్టబద్ధమైన కారణాలు ఉంటాయి. బీమా చేసిన వారు క్లెయిమ్‌లు తిరస్కరణకు గురికాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఫారంలో పూర్తి వివరాలు నింపాలి...

చాలా మంది పాలసీదారులు తమ పాలసీ దరఖాస్తును సొంతంగా నింపకుండా బీమా ఏజెంట్లకే వదిలేస్తుంటారు. ఇలా చేయడం సరికాదు. దరఖాస్తులో పూర్తి వివరాలు ఇవ్వకపోతే క్లెయిమ్‌ల సందర్భంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

సమాచారం దాచి పెట్టవద్దు..


పాలసీ దరఖాస్తులో పొందుపరిచే ప్రతి సమాచారం కీలకమే. దీని ఆధారంగానే బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయిస్తుంటాయి. మీ వయస్సు, వృత్తి, ధూమపానం, మద్యపాన సేవన అలవాట్లు, అప్పటికే ఉన్న రుగ్మతలు, కుటుంబ ఆరోగ్య సమస్యలు, ఇతరత్ర పాలసీ సమాచారం మొదలైనవన్నీ కూడా పొందుపర్చాలి. లేదంటే క్లెయిమ్ రిజెక్ట్ కావడానికి కూడా ఇవి కారణంగా మారవచ్చు.

పాలసీ రెన్యూవల్...

యాక్టివ్‌గా ఉన్న పాలసీ క్లెయిమ్‌లను మాత్రమే బీమా సంస్థలు చెల్లిస్తాయి. అంతేకాదు ప్రీమియం గడువులోగా చెల్లించాలి. లేదంటే పాలసీ లాప్స్ అయిపోయిందన్న కారణాలతో క్లెయిమ్‌లు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుంది.

నామినీ వివరాలు అప్‌డేట్‌గా ఉండాలి..

సాధారణంగా పెళ్లికి ముందు ఉండే పాలసీల్లో తల్లిదండ్రులనే నామినీలుగా పేర్కొంటారు. అయితే పెళ్లి జరిగిన తర్వాత జీవిత భాగస్వామి పేరును కూడా చేర్చడం ఉత్తమం. ఇలా చేయడం వల్ల భవిష్యత్‌లో జరిగే చెల్లింపుల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు.



క్లెయిమ్‌లు ఫైల్ చేయడంలో జాప్యం వద్దు...

క్లెయిమ్‌లను ఫైల్ చేయడంలో ఏమాత్రం జాప్యం చేయకూడదు. ఇది పలు సందేహాలకు దారి తీస్తుంది. సాదారనంగా బీమా కంపెనీలు క్లెయిమ్ విషయంలో సహాయం చేసేందుకు ఒక అధికారిని నియమిస్తాయి. పాలసీదారు తాను తీసుకున్న పాలసీ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఏజెంట్ కాంటాక్ట్ నెంబర్, బీమా సంస్థ గురించి, క్లెయిమ్‌కు అవసరమైన అన్ని రకాల పత్రాలు, పూర్తి సమాచారాన్ని నామినీలకు తెలియజేయడం ఉత్తమం.



బీమా పాలసీలపై అవగాహన పెంచుకోవాలి...

ఏవీఎల్ఎన్ చారి, ఎల్ఐసీ డెవలప్‌మెంట్ అఫీసర్, జగిత్యాల.



బీమా పాలసీలను తీసుకునేటప్పుడు ప్రతి ఒక్కరు వాటిపై అవగాహన పెంచుకోవాలి. తీసుకునే పాలసీ గురించి ముందుగానే తెలుసుకోవాలి. పాలసీ వివరాలను తప్పని సరిగా నామినీకి తెలియజేయాలి. పాలసీని పూర్తిగా అర్థం చేసుకుని తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మార్చుకోవచ్చు.



పల్లెల్లో మొదలైన 'పంచాయితీ'

- ముగిసిస సర్పంచ్‌ల నాలుగేళ్ల పాలన
- ఉపసర్పంచ్ స్థానాలకు అవిశ్వాస బెడద
- పల్లెల్లో జోరందుకున్న రాజకీయాలు
- రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పేందుకు వ్యూహం

వేములవాడ టౌన్ : గ్రామీణ ప్రాంతంలో రాజకీయాలు జోరందుకున్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో పంచాయతీల్లో అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు రాజ్యాంగబద్ధ హక్కు లభించింది. అయితే ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లపై అవిశ్వాసం పెట్టే వీలులేదు. కానీ వార్డు సభ్యుల ద్వారా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై మాత్రం అవిశ్వాసం పెట్టే అవకాశం వార్డు సభ్యులకు దక్కుతోంది. దీంతో ఇన్నాళ్లు ఏ లొల్లి లేకుండా ఉన్న పల్లెల్లో అవిశ్వాస తీర్మానాలు జోరందుకున్నాయి.

తాజాగా వేములవాడ మండలం నాంపెల్లి గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ దండుగుల నాంపెల్లిపై వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టారు. దీంతో నాంపెల్లి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. వేములవాడ మండలంలో 28 గ్రామపంచాయతీలు వున్నాయి. 28 గ్రామ పంచాయతీలకుగాను సర్పంచ్, ఉపసర్పంచ్‌ల పాలకవర్గం కొనసాగుతున్నాయి. గతంలో రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంటేనే అవిశ్వాస తీర్మానం పెట్టేవారు. కానీ 2004లో నాలుగు సంవత్సరాల వరకు అవిశ్వాసం పెట్టరాదు అనే నిబంధనలు తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీల్లో చీటికి మాటికి అవిశ్వాసం పెడితే అభివృద్ధి గాడితప్పుతుందన్న ఆలోచనతో దాన్ని కాస్త నాలుగేళ్లకు పొడిగించారు. నాలుగేళ్లు పూర్తిఅయిన తర్వాతే అవిశ్వాసం పెట్టేలా కొత్త చట్టం ప్రవేశపెట్టారు.

అవిశ్వాసం పెట్టే తీరు...

ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం తీర్మానం తీసుకొచ్చేందుకు మెజార్టీ వార్డు సభ్యుల తీర్మానం అవసరం. ఉదాహరణకు ఒక గ్రామపంచాయతీలో 15 మంది వార్డు సభ్యులు ఉంటే 8 మంది ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుకూలంగా తీర్మానం చేయాలి, ఉపపర్పంచ్‌పై ఎందుకు అవిశ్వాసం పెడుతున్నారో ఒక లేఖలో పేర్కొంటూ మెజార్టీ వార్డు సభ్యులు సంతకం చేసి ఆర్డీవోకు సమర్పించాలి. ఆర్డీవో సదరు వార్డు సభ్యులు చేసిన సంతకాలు నిజమో కాదో అనే దానిపై విచారణ జరిపిస్తారు.

ఈ నివేదిక ఆధారంగా పంచాయతీ అధికారులకు సమాచారం అందిస్తారు. సంబంధిత పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అవిశ్వాస తీర్మానాన్ని పర్యవేక్షిస్తారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం ఏర్పాటు తర్వాత మెజార్టీ సభ్యులు సమావేశంలో పాల్గొంటేనే కొనసాగుతుంది. సమావేశంలో పాల్గొన్న సభ్యుల్లో మెజార్టీ సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేస్తే ఉపసర్పంచ్‌పై వేటు పడుతుంది. ఒకవేళ ఎవరైన సభ్యులు మనసు మార్చుకొని అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే అవిశ్వాసం వీగిపోయినట్లుగా ప్రకటించి సదరు వ్యక్తినే ఉపసర్పంచ్‌గా కొనసాగిస్తారు. ఈ తతాంగం అంతా వార్డు సభ్యులు ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానం పత్రాలు అందించిన నెలరోజుల్లోనే పూర్తి చేసే అవకాశం ఉంటుంది.

పత్తి పూత దశ నుంచి

మెళకువలు పాటించాలి



కృషి

హుజూరాబాద్: ప్రస్తుతం పత్తి పూత దశనుంచి పిందె కాయ దశలో ఉంది. గత వారంలో కురిసిన వర్షాలకు ప్రత్యేకంగా బరువైన నల్ల రేగడి నేలల్లో పత్తి మొక్కలు వడలినట్లు గుంపులు గుంపులుగా చనిపోతున్నాయని హుజూరాబాద్ ఏడీఏ దామోదర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం పత్తి చేలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన తెలిపారు. అధిక తేమ వల్ల మొకకలు చనిపోతున్నాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే సూచన ఉంది. ఈ పరిస్థితుల్లో చేలలో నీళ్లు ఆగకుండా చూసుకోవాలి. మొక్కలు త్వరగా కోలుకోవడానికి వీలుగా 19:19:19 లేదా 13:0:45 లేదా 25:25:0 ఏదో ఒకదానిని కిలో, ప్రాపికోనజోన్ 200 మిల్లీ లీటర్లకు కలిపి ఎకరాకు పిచికారి చేయాలి. వారం తర్వాత కార్బెండిజం+మ్యాంకోజెబ్ 500గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలి. పత్తిలో ఇప్పుడున్న పదునును ఆసరాగా చేసుకొని 35 కిలోలకు యూరియా, 20 కిలోల పొటాష్ ఎరువును ఎకరాకు పై పాటుగా వేయాలి.

● రసం పీల్చే పురుగులు..

- **పచ్చదోమ:** పత్తిలో అక్కడక్కడ పచ్చదోమ ఆశించి ఆకుల నుంచి రసాన్ని పీల్చడం వల్ల ఆకుల అంచుల వెంబడి ఎర్రబడి డొప్పలాగా తయారవుతాయి. నివారణకు పిప్రోనిల్ 400 మిల్లీలీటర్లు (రీజెంట్) లేదా ఫ్లోనికామిడ్ 200 గ్రాములు ఎ కరాకు లేదా ఫ్లూ పై రాడిఫ్యూరోన్ శివాంటో 300 మిల్లీలీటర్లు ఎక రాకు పిచికారి చేయాలి.



- **పేను బంక:** పత్తిలో అక్కడక్కడ పేను బంక పురుగు ఆశించి నష్టపరుస్తుంది. నివారణకు ఎసిఫేట్ 300 గ్రాములు లేదా థమోవిధాక్చామ్ 50 గ్రాములు ఎకరాకు లేదా ఎసిటామిఫైడ్ 50 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలి.
- **తామర పురుగులు:** చిన్నపురుగు ఆకులు అడుగు భాగం నుంచి రసాన్ని పీల్చడం వల్ల, ఆకులపై రాగిరంగు గీతలు మెరుస్తూ కనిపిస్తాయి. నివారణకు పిప్రోనిల్ 400 మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారి చేయాలి.పత్తిలో పెనుబంక, పచ్చదోమ, తెల్లదోమ ఒకే సారి కనిపిస్తే ఫ్లూపైరాడిప్యూరోన్ 300 మిల్లీలీటర్లు(శివాంటోప్రైమ్) లేదా ట్రాన్స్‌ఫామ్ సల్ఫాక్జాప్లోర్ 200 మిల్లీలీటర్లు ఎకరాకు పిచారి చేయాలి.. రసం పీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే అధిక తేమ ఉన్న పత్తిలో గూడరాలుతుంది. కాబట్టి పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు ప్లానిలోఫిక్స్ 4.5 మిల్లీలీటర్లు 10లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **వరి:** కాండం తొలుచు పురుగు నివారణకు నాటి 20 రోజులైన పొలంలో 39 గుళికలు కార్బోఫ్యూరాన్ 10 కిలోలు ఎకరాకు లేదా నాటి 25 రోజలు దాటిన వరిలో కార్బాప్‌హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు పిచికారి చేయాలి..



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.



పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in

నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!




● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

(తలకిందులుగా ముద్రించబడింది)

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM | SVC **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR ఎ/సి -కూకట్‌పల్లి - 2.00PM	ASIAN ఉప్పల్ - 10.40,1.40,7.25	ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
INOX ఎ/సి - 1.35,4.25,10.15	Cine Planet ఎ/సి - కోంపల్లి 1.20	GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
ASIAN కూకట్‌పల్లి ఎ/సి - 4.40PM	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15	SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
ASIAN అత్తాపూర్ - 1.40,7.30	MULTIPLEX HVK ఎల్.బి.నగర్ - 10.15PM	- వరంగల్ 12.10,3.15,6.25,9.40
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 7.40PM		

శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట 2.30,6.30,9.30

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్11.00,2.00,6.00,9.00

విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం11.15,2.15,6.15,9.15

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్వినీ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నరికేల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్ధిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కోంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	MULTIPLEX HVK ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	- వరంగల్ 12.10,3.35,6.45PM
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40PM	SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు
ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781
ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

ఇంటికో కొబ్బరి చెట్టు

- డిమాండ్‌ను బట్టి టేకు మొక్కలు
- ఖమ్మం నుంచి మొక్కల సరఫరా
- 30వేల ఇళ్లకు పంపిణీ షురూ...

కొత్తపల్లి: హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటికో కొబ్బరి మొక్కను పంపిణీ కార్యక్రమానికి సిద్ధమైంది. కరీంనగర్ ఉమ్మడి మండలంలో 30 గ్రామాల్లో పంపిణీ చేయడానికిఉపాధి హామీ అధికారులు కొబ్బరి మొక్కలను సిద్ధం చేశారు. ఖమ్మం నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చిన మొక్కలను శనివారం మండలానికి చేరుకున్నాయి. శనివారం నాడు 20వేల మొక్కలు వచ్చాయని ఏపీవో శారద పేర్కొన్నారు. మిగతా 10వేలు సోమవారం వస్తాయని తెలిపారు. అయితే మండలంలో గ్రామ పంచాయతీ రిజిస్టర్ ప్రకారం ఇంటికో మొక్కను పంపిణీ చేయడమే కాకుండా ఇంటికి పది టేకు మొక్కలను అందిస్తున్నారు. ఇందుకు గాను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పలు సూచనలు చేశారు. ప్రజా ప్రతినిధుల సమక్షంలో వీటిని అందించనున్నారు. అయితే కరీంనగర్ మండలంలో మొత్తం 32,882 వేల ఇళ్లను గ్రామ పంచాయతీ రికార్డుల ప్రకారం ఇళ్లకు ఇంటికో కొబ్బరి మొక్క, పది టేకు మొక్కలను అందించనున్నారు. టేకు మొక్కలు కూడా ఆయా నర్సరీల్లో అందుబాటులో ఉన్నాయని, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో లక్ష పదివేల మొక్కలు ఉండగా, మిగతా అటవీ శాఖ నర్సరీల్లో ఉన్నాయని తెలిపారు. గ్రామాలకు ఏఏ నర్సరీల నుంచి అందించాలని సంబంధిత గ్రామాల పీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. గ్రామాల వారిగా ఆరపెల్లి 603, ఆసిఫ్‌నగర్ 1334, బద్దిపల్లి 300, బహాదూర్‌ఖాన్ పేట 354, బొమ్మకల్ 2928, చానపల్లి 982, చేగుర్తి 461, చెర్లబూత్కూర్ 1061, చింతకుంట 4450, దుర్శేడ్ 1155, ఎలబోతారం 378, ఎలగందుల 1040, ఫకీర్‌పేట425, గోపాల్‌పూర్ 900, ఇరుకుల్ల 375, జూబ్లీనగర్ 332, కమాన్‌పూర్ 420, ఖాజీపూర్ 426, కొత్తపల్లి 2995, మల్కాపూర్ 951, మందులపల్లి 104, మొగ్దుంపూర్ 1045, నాగుల మల్యాల 661, నగునూర్ 1719, నల్లగుంట పల్లి 141, పద్మనగర్ 436, రేకుర్తి 3097, సీతరాంపూర్ 882, తీగలగుట్టపల్లి 2845, వల్లంహాడ్ 306 మొక్కల పంపిణీ చేయనున్నారు. అందుకు సరిపడా మొక్కలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.


గోపాల్‌పూర్‌లో కొబ్బరి మొక్కల పంపిణీ

అల్ఫోర్స్‌లో ఖేల్ ఉత్సవ్- 2017 క్రీడా పోటీలు ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి: మండలంలోని కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇటెక్నో, ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో శనివారం ఖేల్ ఉత్సవ్ 2017 క్రీడా పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, స్విమ్మింగ్, ఫుట్‌బాల్, టెబుల్ టెన్నీస్, టెన్నికాయింట్, రన్నింగ్, లాంగ్ జంప్, చెస్, క్రికెట్, హాకీ పోటీలనునిర్వహించడం జరుగుతుందని గెలుపొందిన విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం రోజున బహుమతులను ప్రాదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు మృతి

కరీంనగర్ క్రైం : కరీంనగర్ మండలం వల్లంపహాడ్ గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు వడ్లూరి నర్సమ్మ(60) శుక్రవారం మృతి చెందింది. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన నర్సమ్మ తన కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంపై కరీంనగర్‌కు వస్తుండగా ఎదురుగా మరొక ద్విచక్ర వాహనం ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగింది. తలకు తీవ్ర గాయాలతో చెల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నర్సమ్మ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

ఘనంగా వినాయక చవితి


బొమ్మకల్‌లోని భారీ విగ్రహం

కొత్తపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్ క్లబ్‌లు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వేడుకలను మిన్నంటాయి. పలు గ్రామాల్లో మట్టి గణపతులను ఏర్పాటు చేశారు. సీతరాంపూర్ గ్రామంలో భజరంగ్ నవయుగ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఏర్పాటు చేశారు. కరెన్సీల మాలలతో దండను అలంకరించారు. పలు గ్రామాల్లో సర్పంచ్‌లు ఎంపీటీసీల ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సంస్థలు, ఆయా కాలనీ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేయగా శుక్రవారం మండపాలకు తీసుకువచ్చి వినాయకులను కొలువునింపారు. వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాగా, భక్తుల భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రేకుర్తిలో నందెల్లి పద్మ ప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, సీతరాంపూర్ సాయిబాబా దేవాలయంలో ఆలయకమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ జంగిలి సాగర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎలగందులలో సర్పంచ్ ఎద్దంటి ప్రకాష్, ఆరపెల్లి కసారపు శ్రీనివాస్, కమాన్‌పూర్‌లో ఆరె అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల చావడిల వద్ద సందడి నెలకొంది.


గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పరిశ్రమలకు అనుమతి రద్దు చేయాలి

కొత్తపల్లి: మండలంలోని కమాన్‌పూర్ గ్రామంలో ఇంటికి సమీపంలో గ్రానైట్ పరిశ్రమలకు సంబంధించిన అనుమతులను రద్దు చేయాలని గ్రామస్తులు శనివారం డీపీవోకు వినతి పత్రం అందించారు. బద్దిపల్లి గ్రామ వివారులో కమాన్‌పూర్ బస్టాండ్ సమీపంలో నివాస ప్రాంతానికి దగ్గరలో కొందరు ఇండస్ట్రీయల్ గ్రానైట్ ఫ్యాక్టరీ నిర్మాణం అనుమతి దరఖాస్తు చేసుకున్నారని, నాలుగు నెలల కిందట బద్దిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి నిర్మాణ అనుమతి ఇవ్వకూడదని దరఖాస్తు ఇచ్చినా కూడా అనుమతి ఇచ్చారని, ఇట్టి నిర్మాణం గృహాలకు దగ్గరగా ఉండటం వలన పొల్యూషన్, భారీ శబ్దాలతో, కెమికల్స్‌తో ఆరోగ్యాలు దెబ్బతింటాయని కాబట్టి అనుమతులు రద్దుచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు బి కొమురయ్య, బిరాజు, శ్రవంతి, సపంత్, కుమార్, అంజనేయులు, రవి, పరశురాం, లస్మయ్య, మల్లయ్య,నీరీయణ, తదితరులు పాల్గొన్నారు.


డీపీవోకు వినతి పత్రాన్ని అందిస్తున్న గ్రామస్థులు

సినిమాగైడ్



శివ	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రాజాడీలక్స్	: అర్జున్‌రెడ్డి
సాయికృష్ణ	: ఆనందోబ్రహ్మ
తీరందాజ్	: ఫిదా
శ్రీ తిరుమల	: వీఐపీ-2
మమత	: లై


ప్రతిమ మల్టీప్లెక్స్

స్క్రీన్-1:అర్జున్‌రెడ్డి(తె):10.15ఉ, 7.10రా, వీఐపీ-2 (తె):4.35సా, వివేకం(తె): 1.45మ,నేనే మంత్రి(తె): 10.40రా,
స్క్రీన్-2: జయ జానకి నాయక(తె): 11.15ఉ, 5సా,లై(తె): 2.10మ, 10.20రా, ఆనందోబ్రహ్మ (తె): 7.50రా, ఫిదా (తె): 4.40సా,అర్జున్‌రెడ్డి(తె):1.10మ, 10.30రా,

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	105.00	108.00
విత్‌స్కిన్	146.00	146.00
స్కిన్‌లెస్	170.00	176.00
బోన్‌లెస్	350.00	360.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)340.00
రిటేల్	(100) 360.00

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	50.00
బెండకాయలు	40.00
పచ్చి మిర్చి	40.00
బీరకాయలు	40.00
కాకరకాయలు	40.00
ఉల్లి(తెల్లది)	25.00
క్యాబేజీ	30.00
వంకాయలు	50.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	60.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	50.00
కాలిఫ్లవర్	30.00
క్యారెట్	80.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	14.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	40.00
చామగడ్డ	40.00
పాలకూర	50.00
తోటకూర	30.00
కొత్తిమీర	100.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00

పప్పులు

శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200

బులియన్



బంగారం
(24క్యారెట్లు): 30,300
(22క్యారెట్లు): 27,760
వెండి(కిలో) : 41,200

మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు



పండ్లను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

చొప్పదండి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా 108వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. చొప్పదండిలోని మదర్ థెరిస్సా పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పచ్చునూరి తిరుపతి, పాత శ్రీనివాస్, వల్లాల జగన్, తొడుపునూరి లక్మయ్య, పెద్ది లక్ష్మీ కాంతం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్నాకర్, సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సత్యప్రసన్న

రామడుగు: రామడుగు మండలం దేశ రాజ్‌పల్లిలో ఆనారోగ్యంతో మృతిచెందిన ఎడమ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు మండల మహిళ రెడ్డి సంఘం అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న పరామర్శించారు. ఈ సందర్భంగా (రూ 2వేల) ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట సంఘం ఎడమ మౌనిక, భాగ్య లక్ష్మి తదితరులు ఉన్నారు.

యువకులకు టీషర్టుల పంపిణీ



యువకులకు టీషర్టులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

రామడుగు: రామడుగు మండలం గోపాల్‌రావుపేటలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన యువకులకు బోడిగే శోభ టీ షర్డులు పంపిణీ ఈ సందర్భంగా 20 మంది ఎమ్మెల్యే పేరు ముద్రించిన షీషర్డులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ పుడూరి మణేమ్మ,మల్లేశం, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొలిపాక మల్లేశం యువకులు శ్రీనివాస్, అనిల్, అశోక్, రాజశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ గురు గౌడ్ జయంతి

రామడుగు: బడుగు బలహీన వర్గాల నాయకుడు నారయణ గురుగౌడ్ జయంతిని మండలంలోని గోపాల్‌రావ ుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కనుకం వంశీ గౌడ్ గురుగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రేణికుంట బాపురాజు వివిధ కులసంఘాల నాయకులు ఆరె బాపురెడ్డి, పండి శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర సాయిలు గౌడ్, ఇరుగురాల భూమేష్, రాజయ్య, అంజయ్య, గంగమల్లు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా కొలువుదీరిన గణనాథులు

గంగాధర : మండలంలోని ఊరూరా వినాయక చవితి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గణనాథుడి ప్రతిమలు భక్తి శ్రద్ధలతో ప్రజలు ఊరూరా ప్రత్యేక మండపాల్లో పూజలు నిర్వహించారు. భారీ ఊరేగింపుల మధ్య వినాయకుడి ప్రతిమలను గ్రామాల్లో పలు వాహనాల్లో తెచ్చి గ్రామాల్లోని వినాయక మండపాల్లో పెట్టి గణనాథడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని 23 గ్రామాల్లోని ప్రజలు భక్తిప్రపత్తులతో 175 గణనాథుడి ప్రతిమలను ప్రతిష్టించగా నిత్య పూజలు అందుకుంటున్నారు. గ్రామాల్లో వినాయక మండప నిర్వహాకులు, స్వచ్ఛంద సంస్థలు, యువజనసంఘాల ప్రతినిధులు, భక్తులు వినాయక ప్రతిమలను గ్రామ గ్రామాన నెలకొల్పారు.



గంగాధర చౌరస్తాలో కొలుదీరిన గణనాథుడి ప్రతిమలు



రామడుగులో కొలువుదీరిన వినాయకుడు

రామడుగులో

రామడుగు: మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. గోపాల్‌రావుపేటలో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా 120 విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొడిమ్యాల వెంకట రమణా,కార్యదర్శి రాపెల్లి శ్రీనివాస్, ముదిగంటి రాజి రెడ్డి, కర్ర శ్యాం సుందర్‌రెడ్డి, కర్ర రాజిరెడ్డి,అట్ల శ్రీని వాస్‌రెడ్డి, జిన్నారం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి

చొప్పదండి: వినాయక చవితిని మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలలోని వినాయక మండపాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండలంలో మొత్తం 195 గణపతి విగ్రహాలను నెలకొల్పారు. మట్టిగణపతులను పలు సంస్థలు తయారు చేసి ఉచితంగా పంపిణీ చేశాయి.

గుట్కా విక్రయదారుడి అరెస్టు

- మూడు సార్లు పట్టుబడిన తీరుమార్చుకోని నిందితుడు

గంగాధర : ప్రభుత్వం నిషేదం విధించిన గుట్కా ప్యాకెట్లను తిరిగి పదే పదే విక్రయిస్తున్న ఓ వ్యక్తిని గంగాధర పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. గంగాధర ఎస్సై స్వరూప్ రాజ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.



అరెస్టు చూపుతున్న ఎస్సై స్వరూప్ రాజ్

మండలంలోని తాడి జెర్రి గ్రామానికి చెందిన రేగూరి రాజేందర్ అనే వ్యక్తి గుట్కా విక్రయాలే ధ్యేయంగా పెట్టుకుని పోలీసులు పట్టుకుని పదే పదే రిమాండ్ చేస్తున్నా గుట్కాలను విక్రయిస్తున్నాడు. ఇప్పటికే గుట్కా ప్యాకెట్లను 3 సార్లు విక్రయిస్తూ పట్టుబడిన రాజేందర్ శుక్రవారం మండలంలోని ఒద్యారం గ్రామంలోని కిరాణాల్లో గుట్కా అమ్మకం చేయడానికి వెళ్లి బ్లూకోర్టు పోలీసులకు సుమారు 60 వేల గుట్కా ప్యాకెట్లతో పట్టుబడ్డాడు. గుట్కా విక్రయాలు విక్రయాలు చేస్తూ మండల ప్రజలను నిషేధిత గుట్కా ప్యాకెట్లు తినేలా చేస్తున్న వ్యాపారిపై పీడీ ఆక్టు కింద కేసు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై స్వరూప్ రాజ్ తెలిపారు.

'రుబెల్లా' అవగాహన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గంగాధర : మండల కేంద్రంలో శనివారం రుబెల్లా టీకాలపై అవగాహన కల్పించాడానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ అవిష్కరించారు. 9 నుంచి 15 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేసేలా రూపకల్పన చేసిన టీకాలను పిల్లల తల్లిదండ్రులు విధిగా వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో లయన్స్ అధ్యక్షుడు వైద రామానుజం, లయన్స్ క్లబ్ జడ్‌సీ వడ్లకొండ రవీందర్, లయన్స్ క్లబ్ సభ్యులు ప్రసాద్, చిప్ప వీరనర్సయ్య, నాగరాజు, ఉడుత శ్రీనివాస్, అశోక్, జనార్ధన్ పాల్గొన్నారు.



పోస్టర్ల ఆవిష్కరణ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

22 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమాన

కరీంనగర్ క్రైం : మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన కేసు ల్లో 22 మంది మందుబాబులకు శనివారం కరీంనగర్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం రాజు జైలుశిక్ష, జరిమానాలు విధిస్తూ తీర్పునిచ్చా రు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణ,రూరల్, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా కరీంనగర్, కరీంనగర్ మండలంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 22 మం ది వాహనదారులను పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.

కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌కు చెందిన నాయిని వీరభద్రయ్య, రామగుండంకు చెం దిన ఎరికిల్ల ప్రభాకర్‌లకు మూడు రోజుల జైలుశిక్ష, నర్సంపేటకు చెందిన అక్కెపల్లి హరిప్రసాద్, పూ డూరుకు చెందిన కొంరయ్యకు రెండు రోజుల జైలుశిక్ష, జరిమాన విధించారు. 22 మంది మందుబాబులకు 49,200 రూపాయల జరిమాన విధించారు.

ఇంటర్వ్యూ



గణపతి మండపాలకు జీయో ట్యాగింగ్

సిహెచ్ రమేష్‌సీఐ చొప్పదండి

ప్రశ్న:గణపతి ఉత్సవాలను ఎలా పర్యవేక్షిస్తున్నారు?

జ:చొప్పదండి సర్కిల్‌లో ప్రతి మండపాన్ని జియో ట్యాగింగ్‌తో అనుసందానం చేశాము. ఆన్‌లైన్‌లో ప్రతి విగ్రహన్ని హైదరాబాద్ వరకు పర్యవేక్షి స్తున్నారు. ప్రతి గణపతి మండపానికి అనుమతులను ఇప్పించాము. నిర్వాహకులతో సమావేశాలను ఏర్పా టు చేసి సూచనలు చేశాము.

ప్రశ్న:సర్కిల్‌లో ఎన్ని గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు?

జవాబు: మూడు మండలాల్లో 5వందల 80 గణపతి విగ్రహాలను నెలకొల్పారు. ఒక్కో మండపానికి నిర్వాహకులు 20మంది వాలంటీర్లను ఏర్పాటు చేయాలని సూచించాము. అదే విధంగా నలుగురు వాలంటీర్లు 24గంటల పాటు మండపం వద్ద నిరంతరం పర్య వేక్షించాలని చెప్పాం.

ప్రశ్న:నిమజ్జన ఏర్పాట్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జవాబు: డిజేలకు అను మతులను నిరాకరించాము. ప్రతి విగ్రహానికి నెంబర్ కోడ్‌ను ఏర్పాటు చేసి వరుసగా వెల్లెలా సమయాన్ని కెటాయించనున్నాము. నిమజ్జనం చేసే తేదిని తెలియజేస్తే వారికి తగిన భద్రత కల్పిస్తాము.

-చొప్పదండి



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX KVK ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC CINEMAS మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVRశివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00


జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్లా	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి
Cinépolis - కూకట్‌పల్లి
Cinemas AMEERPET - అమీర్‌పేట్
Cine Planet - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

MULTIPLEX KVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మీ 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహుదుర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ల ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: • నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. • మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. • పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. • దృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. • మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. • వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. • శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. • వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: • ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. • కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. • గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు • నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. • వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. • రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు • భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. • ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. • భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. • అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

• పోర్టులాండ్ సిమెంట్ • ఫ్లైయాష్ • రంపపు పొట్టు • ఇసక • సిలికా పొడి • రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీ ప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \ge y$ (3) $x < y$ (4) $x \le y$
(5) x = y or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000 \left(1 - \frac{10}{100}\right)^3 - 1000 \left(1 + \frac{10}{100}\right)^2 - 1000 \left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) = $\frac{n(E)}{n(S)}$
P (getting a prize) = $\frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 − 37440 − 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \ge y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \ge y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com


అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూ్ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూ్యట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూ్యట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in



కొలువుతీరిన గణనాథులు

● ఘనంగా వినాయక చవితి వేడుకలు ● జిల్లాలో నవరాత్రి ఉత్సవ శోభ



సుభాష్‌నగర్‌లో గణపతి మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న స్థానికులు

కరీంనగర్ కల్చరల్ : జిల్లా అంతటా శుక్రవారం వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటాయి. అందంగా అలంకరించిన వినాయక మండపాల వద్దకు వివిధ రూపాల్లో ఉన్న భారీ గణనాథులను వాహనాల్లో డప్పు చప్పులు, మంగళ వ్యాయిదాల మధ్య తరలించి ప్రతిష్టించారు. పలు చోట్ల మట్టి గణపతులను పూజించారు.జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్‌లు, మండలాలు, గ్రామాల్లో భక్తులు రెట్టించిన భక్తి ఉత్సాహాలతో ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే మంటపాలకు తరలి వచ్చిన భక్తులు ఇంటిల్లిపాది తమ గోత్ర నామాలు చెప్పించుకుని పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక పరవశం చెందారు.

● ప్రకాశంగంజ్‌లో ఎమ్మెల్యే గంగుల, మేయర్ రవీందర్‌సింగ్ పూజలు...

ప్రకాశం గంజ్‌లోని వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ, గంజ్ వర్తక సంఘం ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన మండపంలో భారీ గణనాథుడికి భక్తులు పూజలు జరిపారు. బారులు తీరి వినాయకుడిని దర్శించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్, డిప్యూటి మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ హాజరై పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ గణపతి దయ తో తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. రైతులకు కాలం అనుకూలించి బాగుండాలనిప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు కాళేశ్వరం ప్రాజెక్ట్ వచ్చే యేటివరకు పూర్తిఅవుతుందని, అప్పుడు ఇంచు భూమి కూడా బీడుగా ఉండదని అన్నారు. రాబోయే రోజుల్లో రోడ్లు టిప్ టాప్‌గా తయారై కరీంనగర్ రూపురేఖలే మారుతాయని స్పష్టంచేశారు.దుర్గానవ రాత్రు లుకూడా గొప్పగా నిర్వహిస్తామని, వినాయక మండపాల మాదిరిగా దుర్గానవ రాత్రులకు కూడా ఉచిత కరెంటు మంజూరు చేయిస్తానని చెప్పారుకార్యక్రమంలో కార్పొరేటర్ కమల్‌జిత్ కౌర్, మేయర్ సతీమణి గోల్డి బల్‌బీర్‌కౌర్, గౌరిశెట్టి మునిందర్, ఎలగందుల మునిందర్, పెద్ది రమేష్, వంగల రమేశ్ , ఆలయ, వరక్త కమిటీ సభ్యులు, వ్యాపారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

● టవర్‌సర్కిల్ వద్ద..

టవర్‌సర్కిల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ గణనాధున్ని ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్, డిప్యూటి మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్ హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో.వంగల రమేశ్, వరాల జ్యోతి నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

● ఒకటో నంబర్ వినాయకుడి వద్ద ...

పాతబజార్ ఒకటో నెంబర్ వినాయకుని వద్ద ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్, డిప్యూటి మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ హాజరై పూజలు చేశారు

● 41వ డివిజన్‌లో ...

41వ డివిజన్ రాంనగర్‌లో సత్యనారాయణ స్వామి, అభయాంజనేయ స్వామి ఆలయం ముందు ఆలయ కమిటి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మంటపం వద్ద కార్పొరేటర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ పూజలు నిర్వహించారు.రోజుకో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలిరోజు అదిలాబాద్ అంజన్న భజన బృందం భక్తి పాటలు , భజనలు పరవశింపజేశాయి. కార్యక్రమంలోమట్టి విగ్రహ దాత వైద రాజమల్లయ్య ఆలయ కమిటి చైర్మన్ కిరణ్ కుమార్, మల్లికార్జున రాజేందర్, భక్తులు పాల్గొన్నారు.



క్లాక్ టవర్ వినాయకుని వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గంగుల

'ట్రినిటీ'లో ఫ్రెషర్స్ డే హంగామా

● సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదగాలి : ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

● సైకాలజిస్టు మెలుకువలతో చక్కటి ఫలితాలు : చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి



ట్రినిటి ఇన్‌స్పైర్ 2017 కార్యక్రమంలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



హాజరైన విద్యార్థినులు

కరీంనగర్ టౌన్: ట్రినిటీ బాలుర, బాలికల ఏసీ జూనియర్ కళాశాలల ఫ్రెషర్స్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రినిటీ వ్యవస్థాపకులు, పెద్దపల్లి శాసనసభ్యుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రముఖ సైకాలజిస్టు రంగా వెంకటేశ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని సమాజ హితం కోరే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఆత్మ గౌరవంతో బతకడానికి చక్కని మార్గం శ్రద్ధగా చదువుకోవడమేనని సూచించారు. మోటివేషనల్ సైకాలజిస్టు, ఎన్ఎల్‌పీ ట్రైనర్ రంగా వెంకటేశ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య జీవితంలో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి కావల్సిన మెళుకువలను వివరించారు. అనంతరం పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించారు. కార్యక్రమంలో ట్రినిటి కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ కోటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్స్ జగన్‌మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, డీన్ మనోహర్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో 2 నుంచి వరుణయాగం

● మూడు రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు

వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి వరుణయాగం నిర్వహించతలపెట్టారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని శ్రీస్వామివారిని ప్రార్థిస్తూ సెప్టెంబర్ 2, 3, 4వ తేదీలలో వరుణయాగం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ వెల్లడించారు. 2వ తేదీ శనివారం, 3వ తేదీ ఆదివారం, 4వ తేదీ సోమవారం ఆలయంలో అభిషేకం, అన్నపూజ తదితర ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నామని, కళాభవన్‌లో శ్రీస్వామివారి నిత్యకల్యాణం, సత్యనారాయణ వ్రతం యథావిధిగా జరుగుతాయని ఆలయ ఈవో దూస రాజేశ్వర్ వెల్లడించారు.